# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
మంగళవారం 27 జనవరి 2026




## విశ్రాంత ఉద్యోగుల సంఘానికి రూ. 25,116/- విరాళం

**జమ్మికుంట, జనవరి 26 (నినాదం)**

హుజురాబాద్ పట్టణానికి చెందిన విశ్రాంత ఎమ్మార్వో దివంగత చింతల సత్యనారాయణ జ్ఞాపకార్థం అయన సతీమణి సత్యలక్ష్మి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం (టీ ఎస్ జి ఆర్ జి ఈ ఏ) హుజురాబాద్ యూనిట్ కు రూ.25,116 విరాళంగా అందజేసారు. ఈ విరాళాన్ని మండల శాఖ అధ్యక్షులు మమ్మద్ ఉస్మాన్ పాషాకు సోమవారం అందచేశారు. అయన విరాళం అందజేసిన సత్యలక్ష్మికి కృతజ్ఞతలు తెలిపారు. విశ్రాంత ఉద్యోగుల సంక్షేమం కోసం సంఘం నిరంతరం కృషి చేస్తుందన్నారు. సంఘానికి విరాళం అందించి ఆమె ఆదర్శంగా నిలిచిందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం హుజురాబాద్ మండల శాఖ కార్యదర్శి గంజి జయవర్ధన్, ఆర్థిక కార్యదర్శి కోయల్కార్ దుర్గాజి, అసోసియేట్ అధ్యక్షులు వి లక్ష్మయ్య, కార్యవర్గ సభ్యులు గాజుల చారుదత్, జె రాంరెడ్డి, కే ప్రభాకర్, మాడిశెట్టి నరసయ్య, గుంటి రాజయ్య, పిల్లల లక్ష్మీనారాయణ, పి గణపతి రెడ్డి, కాసర్ల శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## పాతబస్తీలో అభివృద్ధి పథం...
# కేఎల్ఆర్ విస్తృత పర్యటన

**వంద కోట్లతో జల్ పల్లి-ఫహాడిషరీఫ్-షహీన్‌నగర్ ముఖచిత్రం మారుతుందా?**
**77వ గణతంత్ర దినోత్సవం వేళ ప్రజల్లో దేశభక్తి జ్వాల**
**హైదరాబాద్ తరహా మౌలిక వసతులే లక్ష్యం: కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి**

**మహేశ్వరం జనవరి 26 (నినాదం)**

హైదరాబాద్ నగర తరహాలో జీహెచ్ఎంసీ లో విలీనం అయిన జల్ పల్లి, ఫహాడిషరీఫ్, షహీన్‌నగర్ డివిజన్లను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని మహేశ్వరం నియోజక వర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (కెఎల్ఆర్) స్పష్టం చేశారు. ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.

**గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాతబస్తీలో విస్తృత పర్యటన**

77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని



లక్ష్మారెడ్డి పాతబస్తీ ప్రాంతంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన జెండా వందనం కార్యక్రమాల్లో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. జాతీయ గీతాలాపన అనంతరం స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులు అర్పించారు.

**అంబేద్కర్ రాజ్యాంగానికి నివాళి**

అహింస మార్గంలో బ్రిటిష్ పాలనను తరిమికొట్టిన తర్వాత స్వయంపాలన కోసం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించారని లక్ష్మారెడ్డి కొనియాడారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కులను కాపాడుకోవడమే గణతంత్ర దినోత్సవ అసలైన స్ఫూర్తి అని తెలిపారు.

**జాతీయ జెండాలతో చిన్నారుల సందడి**

వివిధ ప్రాంతాల్లో జాతీయ జెండాలు చేతబట్టి వచ్చిన చిన్నారులు కెఎల్ఆర్ కు ఘన స్వాగతం పలికారు. పిల్లలను అప్యాయంగా దగ్గరకు తీసుకుని మాట్లాడిన లక్ష్మారెడ్డి... మంచి విద్యను అభ్యసించి ఉన్నత స్థానాల్లో నిలవాలని, దేశానికి సేవ చేసే పౌరులుగా ఎదగాలని ఆశీర్వదించారు. ఈ దృశ్యాలు వేడుకలకు మరింత ఉత్సాహాన్ని తీసుకొచ్చాయి.

**ఎంత ఖర్చైనా వెనకడుగు లేదు: కెఎల్ఆర్ హామీ**

జల్ పల్లి, ఫహాడిషరీఫ్, షహీన్‌నగర్ డివిజన్లలో రోడ్లు, డ్రెయినేజీ వ్యవస్థ, వీధి దీపాలు, మంచినీటి వసతులు వంటి మౌలిక సదుపాయాలను పూర్తిస్థాయిలో కల్పించి పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన నిధులు వెచ్చించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం వెనకడుగు వేయబోదని కెఎల్ఆర్ హామీ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు.

**రాజ్యాంగ విలువలే కాంగ్రెస్ మార్గదర్శకం**

కుల, మతాలకు అతీతంగా ప్రజలంతా కలిసి మెలిసి జీవించాలన్నదే భారత రాజ్యాంగ ఆశయమని లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం ఫలాలు అట్టడుగు వర్గాలకు అందేలా కాంగ్రెస్ నాయకత్వం నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో జల్ పల్లి, ఫహాడిషరీఫ్, షహీన్‌నగర్ డివిజన్లకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతీయ జెండాకు అవమానం
### తలకిందులుగా జాతీయ జెండా

**చేవెళ్ల జనవరి 26 (నినాదం):**



చేవెళ్ల మండలంలోని రేగాడి ఘనపూర్ గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా గ్రామ పంచాయతీ ఆవరణలో స్థానిక సర్పంచ్ మాధవి రాం రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆవిష్కరించే సమయంలో అజాగ్రత్తగా వల్ల జెండా తలకిందులుగా ఎగిరింది.జెండా తలకిందులుగా ఉండటానికి గమనించి స్థానికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.జాతీయ జెండా గౌరవానికి భంగం కలిగించే విధంగా సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యంగా వ్యవరించారని స్థానికులు మండిపడ్డారు.జెండా ఆవిష్కరణ అనంతరం సర్పంచ్ మాధవి రాం రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ పై విమర్శలు చేయడం మొదలుపెట్టారు.



## రాజ్యాంగ స్ఫూర్తితో స్వవలంబన
# భారత నిర్మాణమే లక్ష్యం

**మహేశ్వరం, జనవరి 26 ( నినాదం)**

77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ఇంద్రావత్ రవి నాయక్ రాజ్యాంగ విలువలను కాపాడుకుంటూ, శక్తివంతమైన స్వవలంబన భారతాన్ని నిర్మించడమే మన సంకల్పమని మీరపేట్ మాజీ కార్పొరేటర్, బీజేపీ మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జనరల్ సెక్రటరీ ఇంద్రావత్ రవి నాయక్ అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మీర్పేట్ 58వ డివిజన్ పరిధిలో నిర్వహించిన పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు.
ఈ సందర్భంగా చింతలకుంట, లెనిన్ నగర్ ప్రభుత్వ పాఠశాల మరియు అంగన్వాడీ కేంద్రంలో, అలాగే మీరపేట్ బీజేపీ కార్యాలయం వద్ద ఘనంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం 58వ డివిజన్‌లోని వివిధ కాలనీల్లో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఇంద్రావత్ రవి నాయక్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రతి పౌరునికీ సమాన హక్కులు, స్వేచ్ఛ, గౌరవాన్ని కల్పించిందన్నారు. దేశ స్వాతంత్ర్యానికి ప్రాణాలు అర్పించిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాలను కొనసాగించడమే ప్రతి భారతీయుడి బాధ్యత అని తెలిపారు. ముఖ్యంగా యువత రాజ్యాంగ విలువలను అవగాహన చేసుకొని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో జెండా ఆవిష్కరణ చేయడం ద్వారా విద్య, బాలల సంక్షేమానికి బీజేపీ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను ఆయన వివరించారు. పేద, మధ్యతరగతి ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, మహిళలు, విద్యార్థులు, కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దేశభక్తి నినాదాలతో వాతావరణం మార్మోగింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా యావత్ భారతీయ పౌరులందరికీ ఇంద్రావత్ రవి నాయక్ శుభాకాంక్షలు తెలియజేశారు.రాజ్యాంగ స్ఫూర్తిని ప్రజలలో మరింత బలంగా నాటేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.

# అంగరంగ వైభవంగా సత్య సాయి రథయాత్ర

**కన్నుల పండుగ గా మహిళల కోలాటం సాయి నామంతో మారుమోగిన జమ్మికుంట**





**జమ్మికుంట, జనవరి 26 (నినాదం)**

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి మహోత్సవాలను పురస్కరించుకొని సోమవారం జమ్మికుంట పట్టణంలో సత్య సాయి రథయాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించారు. పుట్టపర్తి ప్రశాంతి నిలయం నుండి సత్యసాయి ప్రేమ ప్రవాహిని రథము బయలుదేరి స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయం నుండి చక్కటి కాన్వాయ్ తో బైక్ ర్యాలీ నిర్వహించుకుని పూర్ణకుంభ స్వాగతం తో జమ్మికుంట పట్టణ పురవీధుల మీదుగా అంగరంగ వైభవంగా రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగిందని సత్యసాయి సేవా సమితి కన్వీనర్ గన్ను సతీష్ కుమార్ తెలియజేశారు. సత్య సాయి చెప్పిన మాటలను విని ప్రతి ఒక్కరూ ఆ స్వామి బాటలో నడుచుకుంటే సమాజం బాగుపడుతుందని తెలిపారు. ఈరోజు ఈ రథోత్సవ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ప్రముఖ వ్యాపారవేత్తలు డాక్టర్స్ వివిధ విద్యాసంస్థల విద్యార్థినీ విద్యార్థులు జమ్మికుంట ప్రజలు బాటసారులు అందరూ ఎంతో ఉత్సాహంగా స్వామివారిని దర్శించుకొని ఆనందాన్ని వ్యక్తం చేశారని సమితి కన్వీనర్ తెలియజేశారు. అదేవిధంగా చక్కటి సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆవాస విద్యారణ్య పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఘోష్ నిర్వహించి ప్రజల్ని ఆకట్టుకున్నారని 1500 మంది సోమవారం స్వామివారిని దర్శించుకున్నారని ప్రతి ఒక్కరి పైన స్వామివారి దివ్య అనుగ్రహ ఆశీస్సులు నిండుగా ఉండాలని అందరూ కూడా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని స్వామివారిని ప్రార్థిస్తూ వేడుకున్నట్లు తెలియజేశారు.



## ఏకలవ్య యూత్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జమ్మికుంట, జనవరి 26 (నినాదం)**

ఏకలవ్య యూత్ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని 16వ వార్డులో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట పట్టణ పరిధిలోని 16 వార్డులోని ఏకలవ్య యూత్ అధ్యక్షుడు లోకిని రాజేష్ ఆధ్వర్యంలో ఘనంగా జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యూత్ అధ్యక్షుడు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మీ అందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు. గణతంత్ర దినోత్సవం భారతదేశ జాతీయ పండుగ భారత రాజ్యాంగం 1950 జనవరి 26న అమల్లోకి వచ్చింది. రాజ్యాంగం భారత దేశానికి అత్యున్నత చట్టం. మన రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం .గణతంత్రం దినోత్సవం మనకు ఐక్యత మరియు సమానత్వం యొక్క సందేశాన్ని ఇస్తుంది. డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ మన రాజ్యాంగ పితామహుడు మనం ఎల్లప్పుడూ మన రాజ్యాంగాన్ని గౌరవించాలి. మనం భారతీయులం అయినందుకు గర్వపడాలి. అని ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎరుకల కుల పెద్దలు కూతాటి రాజయ్య , తిరుపతి సమ్మయ్య, రేవెల్లి సమ్మయ్య, బుచ్చయ్య,తిరుపతి రాజమౌళి, ఎల్ల స్వామి, శ్రీనివాసు, లోకిని రాజయ్య, చిన్న రాజయ్య,గండికోట సమ్మయ్య, పల్లపు రవి, కరుణాకర్ రెడ్డి, తిరుపతి రవీందర్ కూతాటి సారమ్మ , తిరుపతి మంజుల, సుమలత, రేవెల్లి శిరీష ,లోకిని శ్రావణి, కూతాటి మమత రేవెల్లి రాధమ్మ, మరియు నా తోటి యూత్ సభ్యులు రేవెల్లి తిరుపతి, సతీష్, అంజి, రాజ్ కుమార్ మహేష్, వెంకటేష్ రాజేష్, కేంసారపు శంకర్ ,తిరుపతి సంపత్, కుర్ర రాజు, కట్ట వెంకటేష్, లోకిని సురేష్, రాజ్ కుమార్, ఉండాటి అనిల్, అఖిల్, కుర్ర సతీష్, పల్లకొండ మహేందర్,v. జగిత్యాల్ తదితరులు పాల్గొన్నారు

## మాధవ సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో
# క్రీడాకారులందరికి అన్న ప్రసాద వితరణ

**మిర్యాలగూడ జన్మ 26 (నినాదం)**

77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా మాధవ సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో బ్యాడ్మింటన్ అసోసియేషన్ సెక్రటరీ నవీన్ గణతంత్ర దినోత్సవ సందర్భంగా క్రీడాకారులందరికి అన్న ప్రసాద వితరణ చేపట్టాలని కోరగా సోమవారం ఈ మేరకు మాధవ సేవ ట్రస్ట్ తరపున అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఎన్ఎస్పి క్యాంప్ గ్రౌండ్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాధవ సేవ ట్రస్ట్ పౌండర్స్ జివిడి ప్రసాద్,చీదెళ్ల వెంకటేశ్వర్లు(ఆయిల్ శీను) డాక్టర్ బండారు కుశలయ్య,గోళ్ళ వేణు ,గుడుగుంట్ల శివ గణేష్,కర్నాటి శరత్ బాబు, కనిగిరి సాంబమూర్తి,కండే కృష్ణమూర్తి,ఎక్కామణిదీప్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో
# ఘనంగా రిపబ్లిక్ డే ఉత్సవాలు
### వివిధ క్రీడలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం

**జమ్మికుంట, జనవరి 26 (నినాదం)**

జమ్మికుంట (బాలుర) ఉన్నత పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా జమ్మికుంట మండల విద్యాశాఖ అధికారిని ఎం. హేమలత, ప్రత్యేక ఆహ్వానితులుగా సీనియర్ సివిల్ జడ్జి (కోదాడ) కె. సురేష్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు డి. రామనాథం హాజరు అయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ బాబు మాట్లాడుతూ నేటి విద్యార్థులు చదువుతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. విద్యార్థులు, యువత పక్కదారిన పట్టకుండా చదువుతోనే వినయం, విధేయతలు నేర్చుకోవాలని సూచించారు. మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ప్రపంచంలోకెల్లా అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని అందించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం ను స్ఫూర్తితో విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలి.1950 జనవరి 26వ తేదీ నుండి



భారత రాజ్యాంగం అమలులోకి వచ్చింది. ఆరోజు నుండే భారతదేశం లౌకిక, సామ్యవాద, ప్రజాస్వామ్య దేశంగా నిలిచింది.భారత రాజ్యాంగం లోని ప్రాథమిక హక్కులు, విధులు, బాధ్యతలు తో పాటుగా "ఓటు" అనే వజ్రాయుధం అందివ్వడం జరిగింది.ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు ద్వారా నిజమైన ప్రజాస్వామ్య నిర్మాణం కోసంనేటి యువత ముందుండాలి. తదనంతరం పాఠశాలలో నిర్వహించిన వివిధ క్రీడా పోటీలలో విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది.

## రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు
# దేశ ప్రజలకు పండుగ రోజు
### వంచ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షులు టిడిపి పార్లమెంట్ నియోజకవర్గం కరీంనగర్

**కరీంనగర్, జనవరి 25(నినాదం)**

తెలుగు దేశం పార్టీ పార్లమెంట్ నియోజక వర్గ కార్యాలయంలో పార్లమెంట్ అధ్యక్షులు వంచ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగుర వేసి దేశ ప్రజలకు ఘనతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేయడం జరిగింది. ఈ సందర్భంగా భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా ముందుకు సాగాలని వంచ శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. మహోన్నత రాజ్యాంగాన్ని లిఖించిన, దేశం కోసం త్యాగాలు చేసిన మహనీయులను స్మరించుకోవలసిన ఆవశ్యకత ఉందన్నారు.ప్రజాస్వామిక, గణతంత్ర, లౌకిక, సామ్యవాద, సార్వభౌమ దేశంగా భారతదేశ దేశాభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశ సమగ్రత కోసం ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలన్నారు. జనవరి 26వ తేదీ దేశ ప్రజలకు రాజ్యాంగం అమలులోకి వచ్చిన ఈ రోజుదేశ ప్రజలందరికి పండుగ లాంటిదని, ఈ రోజున రాజ్యాంగం



అమలులో రావడం భారత్ గణతంత్ర దేశాంగా ఆవిర్భవించింది అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రధాన కార్యదర్శి నాగుల బాలగౌడ్, దామెర సత్యం, రొడ్డ శ్రీనివాస్, రొడ్డ శ్రీధర్, ఎర్రవెల్లి రవీందర్,ఆకుల కాంతయ్య, ఎల్లిమిళ్ల కిషన్,కళ్యాడపు నరేష్, సందబోయినా రాజేశం, ఎర్రవెల్లి వినీత్, వేముల రాజేశం, దాసరి రామకృష్ణరెడ్డి,సాయిల్లా రాజమల్లయ్య, ఇట్టా మల్లేశం,లక్ష్మణ్ రావు, దామోదర్ రావు, మహిబూబు ఖన్, కనకయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## మేము సైతం... దేశ సేవలో



*దేశానికి సేవ చేయడంలో మేము సైతం ముందున్నామని ముగ్గురు చిన్నారులు గణతంత్ర దినోత్సవం సందర్భంగా త్రివర్ణ పతాకం రంగులతో ఉన్న వస్తువులను ధరించి జాతీయ జెండాతో దేశ సేవకు మేము అంకితం అంటూ నినాదం చేశారు. ఈ వేషధారణలో ఉన్న చిన్నారులను చూసి పలువురు అభినందనలు తెలపడంతో పాటు చిన్న వయసులోనే దేశంపై చిన్నారులకు ఉన్న ప్రేమ పట్ల అభినందనలు వ్యక్తం చేశారు.*

*- నినాదం న్యూస్*

# వెలిచాల ప్రజా కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు
### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన వెలిచాల రాజేందర్ రావు

**కరీంనగర్, జనవరి 26(నినాదం)**

కొత్తపల్లిలోని వెలిచాల ప్రజా కార్యాలయంలో సోమవారం భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రాజేందర్ రావు మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, గౌరవం కల్పించిందన్నారు. ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక, సామ్యవాద, సార్వభౌమ దేశంగా భారత్ ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. జనవరి 26 దేశ ప్రజలందరికీ గర్వకారణమైన పండుగ అని తెలిపారు.ప్రజాస్వామ్య విలువలను మరింత బలోపేతం చేయడం, సమ్మిళిత అభివృద్ధిని వేగవంతం చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం విస్తృత స్థాయిలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. పేదల సంక్షేమం, యువత ఉపాధి, మహిళల సాధికారతే ప్రభుత్వ ప్రాధాన్యతలుగా కొనసాగుతున్నాయని చెప్పారు.
అదేవిధంగా స్వాతంత్ర్య సమరయోధులు, రాజ్యాంగ నిర్మాతలు కన్న కలలను సాకారం చేయాలంటే ప్రతి ఒక్కరూ దేశ రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. యువత చదువుతో పాటు దేశభక్తిని పెంపొందించుకుని బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మీసా రమాదేవి, కోడూరు రవీందర్ గౌడ్, ఆకుల నరసన్న, నందెల్లి ప్రకాష్ అనంతుల రమేష్, వేల్పుల వెంకటేష్, పోరండ్ల రమేష్, వజీరు, లక్ష్మణ్ రాజు, గండి శ్యామ్, గండి గణేష్ కర్రె రాజు, వెలిచాల రాజేందర్ రావు యువసేన జిల్లా అధ్యక్షుడు కాసారపు కిరణ్ కుమార్, పెద్ది శ్రీనివాస్, రాచర్ల పద్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



మంగళవారం, తెలంగాణ
27 జనవరి 2026

# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

### అగ్నిప్రమాదంలో కోల్పోయిన కుటుంబానికి
## లయన్స్ క్లబ్ అశ్వాపురం స్టార్స్ చేయూత




**అశ్వాపురం, జనవరి 26 ( నినాదం):** మండల పరిధిలోని బట్టీల గుంపు గ్రామపంచాయతీ లోని శ్రీరామ్‌నగర్‌లో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన కలేటి హరిబాబు కుటుంబానికి, ఓరుగంటి బిక్షమయ్య విజ్ఞప్తి మేరకు లయన్స్ క్లబ్ ఆఫ్ అశ్వా పురం స్టార్స్ ఆధ్వర్యంలో సహాయం అందించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి 25 కిలోల బియ్యం, దుప్పట్లు, వంట గిన్నెలు, ఒక వారం రోజులకుగాను అవసరమైన సరుకులు అలాగే రూ. 1,000 నగదు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో బట్టీల గుంపు సర్పంచ్ కలేటి సరిత, ఉపసర్పంచ్ లక్ష్మణరావు, మాజీ సర్పంచ్ బట్ట సత్యనారా యణ, ఓరుగంటి బిక్షమయ్యతో పాటు లయన్స్ క్లబ్ సభ్యులు డాక్టర్ బి.వి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. సర్పంచ్ కలేటి సరిత మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ అశ్వాపురం స్టార్స్ వారి సేవలు అభినందనీయమని ప్రశంసించారు. సమస్య ఎక్కడ ఏర్పడినా అక్కడికి వెళ్లి ప్రజలను ఆదుకోవడంలో లయన్స్ క్లబ్ సభ్యులు ముందుంటారని ఆమె పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు



**అశ్వాపురం, జనవరి 26 (నినాదం):** అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జాతీయ గీతం ఆలపించి దేశభక్తి తో కూడిన నినాదాలు చేశారు, నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగం ఏర్పాటు చేసుకుని అమలులోకి వచ్చిన రోజుని మనం ఒక పండగ లాగా నిర్వహించు కుంటున్నాం. సర్వమానవ సౌభ్రాతృత్వం, సమన్యాయం ప్రతి భారతీయునికి ప్రాథమిక హక్కులు రాజ్యాంగం ద్వారానే మనకు లభించాయని తెలుపుతూ భారత రాజ్యాంగం ఒక పవిత్ర గ్రంథమని భావించాలన్నారు. రిపబ్లిక్ డే సందర్భంగా భారత ప్రజలందరికీ మండల కాంగ్రెస్ తరపున శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పార్టీ నాయకుడు మట్టా వీరభద్రారెడ్డి దేశభక్తి గేయాన్ని పాడి దేశభక్తి స్ఫూర్తిని పెంచారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి ఓరుగంటి రమేష్ బాబు, కొండబత్తుల ఉపేందర్, మాదినేని రాంబాబు, తూము వీరరాఘవులు, చెంచల రాము, బచ్చు వెంకటరమణ, కంసాని శేషయ్య, తెల్లం వీరభద్రం, బొబ్బల వీరన్న, తదితర నాయకులు పాల్గొన్నారు.

## అధ్యక్షురాలి అనుమతి లేనిదే షట్టర్ల కేటాయింపు చెల్లదు

### భీంగల్ వ్యవసాయదారుల సంఘం తీర్మానం
### ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు
### అధ్యక్షురాలు బద్దం సునీత నర్సా రెడ్డి వెల్లడి



**ఆర్మూర్, జనవరి 26 (నినాదం):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజక వర్గం మోర్తాడ్ మండల కేంద్రంలోని భీంగల్ తాలూకా వ్యవసాయదారుల సంఘ కార్యాలయం ముందు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వ హిం ఓచారు. భీమ్గల్ తాలూకా వ్యవసాయదారుల సంఘం అధ్యక్షురాలు బద్దం సునీత నరసారెడ్డి, వ్యవసాయదారుల సంఘం కార్యవర్గ సభ్యులు జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ వందనం గావించి, అనంతరం రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వ హించి, ఈ సందర్భంగా భీంగల్ తాలూకా వ్యవసాయదారుల సంఘం అధ్యక్షురాలు బద్దం సునీత నర్సారెడ్డి,సంఘ సభ్యులు, కార్యవర్గంతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. జెండా ఆవిష్కరణ అనంతరం వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. సంఘం అభివృద్ధి, భవిష్యత్తు ప్రణాళికలపై ఈ సందర్భంగా సుదీర్ఘ చర్చ జరిగింది. ముఖ్యంగా సంఘానికి చెందిన దుకాణ సముదాయం (షట్టర్లు) కేటాయింపుపై కీలక నిర్ణయం తీసుకున్నారు. సంఘం అధ్యక్షురాలి ముందస్తు అనుమతి లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా షట్టర్లను ఎవరూ కిరాయికి తీసుకోరాదని, ఒకవేళ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. సంఘం వ్యవహారాలన్నీ అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు ఏనుగు కిషన్, సలహాదారులు రేంజర్ల గంగారాం, బి.జి. గంగారాం, డాక్టర్ గంగారాం, జనరల్ సెక్రెటరీ సుంకేట్ రవి, జాయింట్ కార్యదర్శులు క్యాతం మైపాల్, దేవిదాస్, పాల నరసయ్య,వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భీమ్ గల్ మున్సిపల్ ఎన్నికల బరిలో జనసేన...




ఆర్మూర్, జనవరి 26 ( నినాదం) : బాల్కొండ నియోజకవర్గం భీంగల్ పట్టణంలో గత ఐదు రోజుల క్రితం జనసేన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. సోమవారం భీంగల్ పట్టణంలో గల జనసేన పార్టీ కార్యాలయంలో 77 వ, గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని, భీంగల్ పట్టణ జనసేన పార్టీ నాయకులు జనసేన పార్టీ కార్యాలయం ముందు జాతీయ జెండాను ఆవిష్కరించి, వందనం గావించి విద్యార్థులకు పండ్లు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం భీమ్ గల్ మున్సిపాలిటీలో రాబోయే ఎన్నికల నేపథ్యంలో జనసేన పార్టీ తమ రాజకీయ వ్యూహాన్ని వేగవంతం చేసిందని తెలిపారు. భీమ్ గల్ మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం ప్రతి వార్డులలో జనసేన పార్టీ అభ్యర్థులు పోటీ చేయబోతున్నారు. జనసేన పార్టీ నాయకులు తెలియజేశారు. ప్రజా సేవ చేయాలనే తపన, నిబద్ధత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఆసక్తి కలిగిన వారు తక్షణమే భీమ్ గల్ లోని జనసేన పార్టీ కార్యాలయానికి వచ్చి తమ పేర్లను నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. అవినీతి రహిత పాలన, స్థానిక సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జనసేన ఈ ఎన్నికల్లో ముందుకు వెళ్తోంది, మార్పు కోరుకునే వారు, జనసేన సిద్ధాంతాలకు కట్టుబడి ఉండేవారు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, జనసేన పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన బాల్కొండ నియోజకవర్గం కో-ఆర్డినేటర్ శివసారి ఫణీంద్ర, భీంగల్ మండల్ కో ఆర్డినేటర్ డాక్టర్, శ్రీకాంత్ రామావత్, బి.దిలీప్, దామ నవీన్, ప్రసన్న, రమేష్, తదితరులు,పాల్గొన్నారు.

## గణతంత్ర వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు సునీల్ రెడ్డి





**ఆర్మూర్, జనవరి 26( నినాదం) :** బాల్కొండ నియోజకవర్గంలోని మండల కేంద్రమైన మోర్తాడ్ గ్రామ ప్రజా నిలయ భవనంలో బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ స్థాయి నాయకుల సమక్షంలో ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి 77 వ, గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ జెండాను ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ఆవిష్కరించి, జాతీయ వందనం గావించి, విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు, పాల్గొన్నారు.

# వాడ వాడల రెపరెపలాడిన మువ్వన్నెల జాతీయ జెండాలు

**ఆర్మూర్,బాల్కొండనియోజకవర్గం,జనవరి26 ( నినాదం):** ఆర్మూర్, బాల్కొండ నియోజకవర్గంలలో గల ఆయా గ్రామపంచాయతీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, మహిళ సర్పంచులు సోమవారం 77వ, గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించు కొని, ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు మహాత్ముల ఫోటోలను ఏర్పాటు చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించి, జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఆర్మూర్ బాల్కొండ నియోజకవర్గం లోగల మున్సిపాలిటీ కార్యాల యాల్లో మున్సిపల్ అధికారులు రవీందర్, గోపు గంగాధర్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అభిజ్ఞాన్ గాల్వియా,ఆర్మూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం భవనం ముందు ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి,ఆర్మూర్‌లోని పి.వి.ఆర్. భవనంలో ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వినయ్‌కుమార్‌రెడ్డి, బాల్కొండ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం భవనంముందు బాల్కొండ ఎమ్మెల్యే వేములప్రశాంత్‌రెడ్డి, బాల్కొండ నియోజక వర్గం ప్రజా నిలయ భవనంలో బాల్కొండ ఇన్చార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి, ఆయా మండలాల్లోని రెవెన్యూ కార్యాలయం ముందు తాసిల్దారులు, ఆయా మండలాల రెవెన్యూ కార్యాలయం ముందు ఎంపీడీవోలు, వ్యవసాయ కార్యాలయాల ముందు, వ్యవసాయ శాఖ అధికారులు, విద్యా కేంద్రం ముందు ఆయా మండలాల విద్యాశాఖ అధికారులు, ఐకెపి కార్యాలయం ముందు ఏపీఎంలు, ఆయా పోలీస్ స్టేషన్లో సీఐలు, ఎస్సైలు, ఎక్సైజ్ కార్యాలయం లలో ఎక్సైజ్ సీఐ లు, ఎక్సైజ్ ఎస్సైలు, ఆయా మండలాల్లో గల ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాల లో, ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో ఆయా కళాశాలల ప్రిన్సిపల్ లు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఉపాధ్యాయులు, పశు వైద్య కార్యాలయం ముందు పశువైద్యాధికారులు, వివిధ కుల సంఘాల భవనాల ముందు ఆయా కుల సంఘాల పెద్దలు, కుల సంఘాల సభ్యులు, మహనీయుల విగ్రహాల ముందు వివిధ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, వివిధ కుల సంఘాల పెద్దలు సంఘ సభ్యులు మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించి విగ్రహాల ముందు జాతీయ జెండాలను ఆవిష్కరించి



ఘనంగా 77వ, గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మోర్తాడ్ మండల కేంద్రమైన మోర్తాడ్ గ్ర గ్రామపంచాయతీ కార్యాలయం ముందు స్థానిక సర్పంచ్ భోగా నిత్యానంద్, దొనకల్ గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు స్థానిక సర్పంచ్ గడ్డం అనిల్, తిమ్మాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్థానిక సర్పంచ్ పుప్పల నరేష్, ధర్మోరా గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్గాల మానస లక్ష్మణ్, శేట్పల్లి గ్రామపంచాయతీలో స్థానిక సర్పంచ్ పేగడ విజయ్ కుమార్, గాండ్లపేట్ గ్రామ సర్పంచ్ సుభాష్, పాలెం గ్రామపంచాయతీలో స్థానిక సర్పంచ్ పలిగిరి రాధా రవి,ధోన్‌పాల్ గ్రామపంచాయతీకార్యాలయంలో ముత్యాల బాజమ్మ రాములు, సుంకేట్ గ్రామపంచాయతీ కార్యాలయంలో మక్లూరు వనజ నరస గౌడ్, వడ్యారు గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ఎర్రం శీను లు, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ కార్యాలయ కార్యదర్శులు, కా రోబర్లు, వివిధ శాఖల ఆధ్వర్యంలో స్థానిక సర్పంచులు మహనీయుల చిత్రపటాలకు పూజా కార్యక్రమాలు నిర్వహించి జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ వందనం గావించారు.

గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆయా గ్రామాలలోపాఠశాల విద్యార్థులకు,యువజన సంఘాలకు నిర్వహించిన క్రీడ పోటీలలో విజేతలైన విద్యార్థులకు, యువకులకు ఆయా గ్రామాల స్థానిక ప్రజాప్రతినిధులు బహుమతి ప్రధానం చేశారు.



గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరిం చుకొని ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల, ప్రభుత్వ జూనియర్ కళా శాలల, ప్రైవేటు డిగ్రీ, జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్‌లు, అధ్యా పక బృందం సభ్యులు, ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు, పాఠ శాలల ఉపాధ్యాయుల బృందం ఆధ్వర్యంలో ఆయా పాఠశాలల, కళాశాలల విద్యార్థులు జాతీయ మహనీయుల రూప దారణాలు ధరించి, జాతీయ జెండాలను పట్టుకొని గ్రామా లలోని ప్రధాన వీరుల గుండా భారీ ర్యాలీ నిర్వహించి ఘనంగా 77 వ, గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని వివిధ కాలనీలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

మండల కేంద్రమైన మోర్తాడ్ గ్రామంలో గల మహనీయుల విగ్రహాలకు, ఆయా గ్రామాలలో గల మహిళ విగ్రహాలకు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, వివిధ కుల సంఘాల పెద్దలు సంఘ సభ్యులు పూలమాలలు వేసి, గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జండా ఆవిష్కరణలు చేశారు. ఆర్మూర్ బాల్కొండ నియోజకవర్గంలోని అన్నిమండల కేంద్రాల్లో, మున్సిపాలిటీ పరిధిలో, ఆయా గ్రామాలలో, ఆయా కాలనీలలో, ఆయా వార్డులలో 77 వ, గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. 77 వ, గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని వాడవాడలా జాతీయ జెండాలు రెపరెపలాడాయి.

### బాధిత కుటుంబానికి
## శివకామేశ్వరి గ్రూప్స్ భరోసా



**అశ్వాపురం, జనవరి 26 (నినాదం):** మండల పరిధిలోని బట్టిల గుంపు గ్రామ పంచాయతీ రాంనగర్?లో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన కలివేటి హరిబాబు కుటుంబానికి శివకామేశ్వరి గ్రూప్స్ ఆధ్వ ర్యంలో సహాయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా శివకామేశ్వరి గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు బాధిత కుటుంబాన్ని పరామర్శించి, బియ్యం, వంట పాత్రలు, బట్టలు, నిత్యావసర సరుకులతో పాటు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కలేటి సరిత, ఉపసర్పంచ్ లక్ష్మణరావు, మాజీ సర్పంచ్ బట్ట సత్యనారాయణ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. బాధిత కుటుంబానికి దాతలు అవసరమైన సహకారం అందించాలని వారు కోరారు.

### మండలంలో ఘనంగా
## గణతంత్ర వేడుకలు



**ఖమ్మం, జనవరి 26(నినాదం):** ఖమ్మం నియోజవర్గ పరిధిలోని రఘునాథపాలెం మండల కేంద్రంలో సోమవారం స్థానిక ఎంపీపీ కార్యాలయం నందు ఎంపీడీవో అశోక్ కుమార్ జాతీయ జెండాను ఎగరవేశారు. అదేవిధంగా ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణంలో గ్రామ కార్యదర్శులు సర్పంచులు జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్ర మంలో సుధాకర్ రెడ్డి, యూ డి సి రాజశేఖర్, ఎల్డిసి వంశీ, ఏపీవో పద్మయ్య నాయుడు,దీపక్ కంప్యూటర్ ఆపరేటర్ - రవి కుమార్ అటెండర్ - పాషా తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**అశ్వాపురం, జనవరి 26( నినాదం):** మండలంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీ కార్యాలయాలు, వ్యవసాయ సహకార సంఘ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్లు, పాఠశాలల్లో, అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో అధికారులు, సిబ్బంది పాల్గొని జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతపై ప్రసంగాలు చేశారు. భారత రాజ్యాంగం ప్రజలకు కల్పించిన హక్కులు, బాధ్యతలు, దేశాభివృద్ధిలో ప్రతి పౌరుడు పోషించాల్సిన పాత్ర గురించి వివరించారు. గ్రామపంచాయతీ స్థాయిలో జరిగిన వేడుకల్లో సర్పంచులు, కార్యదర్శులు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్లలో నిర్వహించిన కార్యక్రమాల్లో పోలీసులు జాతీయ పతాకాన్ని ఎగరవేసి దేశ రక్షణలో తమ బాధ్యతలను గుర్తు చేసుకున్నారు. పాఠశాలల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో విద్యార్థులు జాతీయ గీతం ఆలపించడంతో పాటు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఉపాధ్యాయులు గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమాల ద్వారా దేశభక్తి భావన ప్రజల్లో మరింత బలపడిందని అధికారులు తెలిపారు. గణతంత్ర దినోత్సవం ప్రతి భారతీయుడికి గర్వకారణమని, రాజ్యాంగ విలువలను కాపాడుతూ దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.



## గణతంత్ర దినోత్సవ వేడుకలు ప్రశాంతినగర్‌లో ఘనంగా నిర్వహణ



**ఖమ్మం, జనవరి 26(నినాదం):** గణతంత్ర దినోత్సవ సందర్భంగా సోమవారం ఖమ్మం నగర పరిధిలోని ఆరో డివిజన్ ప్రశాంతినగర్?లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వర రావు ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం, రాజ్యాంగ విలువలు ప్రతి పౌరుడు గౌరవించాలని, దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు,కాలనీ యువత, మహిళలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని జాతీయ గీతం ఆలపించారు. అనంతరం మిఠాయిలు పంచుకొని గణతంత్ర దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు.

## త్యాగధనుల పోరాట ఫలితమే స్వాతంత్ర్యం

### రాజ్యాంగమే దేశ నిర్మాణానికి పునాది: జాతీయ జెండా ఆవిష్కరించిన కాపుకృష్ణ

**కొత్తగూడెం, జనవరి 26 (నినాదం)** రామవరం టిబీజీకేఎస్ కార్యాలయంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొత్తగూడెం వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో టిబీజీకేఎస్ స్టేట్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపుకృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాపుకృష్ణ మాట్లాడుతూ... ఎందరో త్యాగధనుల పోరాటాల ఫలితంగా భారత్?కు స్వాతంత్ర్యం లభించిందని అన్నారు. స్వతంత్ర భారతదేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగాన్ని రచించి దేశానికి అందించారని కొనియాడారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజును గణతంత్ర దినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైన్, ఈశ్వరయ్య, సూరిబాబు, గౌస్, తుంగ రాజు, గడప రాజయ్య, పెంట్రాజ్, ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, తిరుపతి, రాజేష్, రాజేందర్, పూర్ణ, చందు, టార్జన్ తదితరులు పాల్గొన్నారు.



# మణుగూరులో గణతంత్ర వేడుకలు







**మణుగూరు జనవరి 26 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం మణుగూరు మండలంలో 77వ గణతంత్ర వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు క్యాం కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలను ఆలపించారు. స్థానిక డిఎస్పి కార్యాలయంలో జాతీయ జెండాను సీఐ నాగబాబు ఆవిష్కరించి జాతీయ గీతాలను ఆలపించారు. అనంతరం స్థానిక పోలీసు లు కవాతు నిర్వహించి వారి నుండి సిఐ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ అద్దంకి నరేష్ జాతీయ జెండాను ఆవిష్క రించి జాతీయ గీతాలను ఆలపించారు. స్థానిక ఎంపీడీవో కార్యాల యంలో ఇన్చార్జి ఎంపీడీవో వెంకటేశ్వరావు జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అలాగే రేణుక అక్షరం మహిళా మండలి కార్యాలయంలో జాతీయ జెండాను సీనియర్ పార్టీ కార్యకర్త మహమ్మద్ షరీఫ్ జాతీయ జెండాను ఆవిష్క రించి జాతీయ గీతాన్ని ఆలపించారు. స్థానిక ఎమ్మెల్యే పట్టణంలో అనేక ప్రాంతాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి అనంతరం ఆయన ప్రసంగించారు. మన దేశానికి స్వతంత్రం సిద్ధించి 77 సంవత్సరాల అవుతుందని ఇది కేవలం కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు మహాత్మా గాంధీ, జవహర్లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, అల్లూరి సీతారామ రాజు లాంటి మహనుభావులు కృషి ఫలితంగానే ఈ దేశానికి స్వతంత్రం సిద్ధించినట్లు ఆయన పేర్కొన్నారు. దేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ వారి చేతిలో ప్రాణ త్యాగం చేసిన మహాత్మాగాంధీ చిరస్మరణీయంగా ఆయన త్యాగం దేశం మరిచిపోదని ఆయన స్పష్టం చేశారు. అలాగే తెలంగాణ రాష్ట్రం అవతరించడానికి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత్రి సోనియా గాంధీ త్యాగఫలమే ఈ తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. ఈ దేశం గాని రాష్ట్రంగాని అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆయన స్పష్టం చేశారు.

పేదల అభ్యున్నతి దేశ అభివృద్ధి కోసం దేశ భద్రత కోసం కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణ యాలు ఇవాళ దేశం సుభిక్షంగా ఉంటుందని ఆయన అన్నారు. కాం గ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు సాగునీటి ప్రా జెక్టులు వలన దేశంలో రైతాంగం సస్యశ్యామలంగా పంటలను పండిస్తున్నారని ఆయన అన్నారు. దారిద్ర రేఖ అంచునున్న వ్యవసా య కూలీల కోసం మనం మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రవేశపెట్టిన పనికి ఆహార పథకం ఎంతో ప్రయోజనకరంగా ఉందని ఆయన అన్నారు. దీనికి బిజెపి ప్రభుత్వము గండికొడుతూ పేర్లు మార్పిడి చేస్తూ కాంగ్రెస్ పార్టీని బదనాం చేయాలని చూస్తుందని అని అన్నారు. పినపాక నియోజక వర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కోట్లు రూపాయలుసంక్షేమ పథకాలు కోసం కేటాయిస్తున్నారని తద్వారా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేప డుతున్నట్లు అని పేర్కొన్నారు. ప్రతి మహిళా అభివృద్ధి చెందేందుకు మహిళా సాధికారిక సాధించేందుకు స్వయం సేవ సంస్థ ద్వారా ఆర్థికంగా రుణాలు మంజూరు చేయడం. తద్వారా మహిళలు అభివృద్ధి చెందుతూ ఉండటం జరుగుతుందని అన్నారు.

మహిళ లను మరింత ఆదుకునేందుకు మహాలక్ష్మి పథకంతో ఉచిత బస్సు పథ:కాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని ఆయన అన్నారు. నియోజక వర్గంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,తుమ్మల నాగేశ్వరావు,బట్టి విక్రమార్క, ఆధ్వర్యంలో ఉమ్మడిఖమ్మం జిల్లాలో వ్యవసాయం సస్యశ్యామలం అయ్యేందుకుబృహత్తర ప్రణాళికలు సిద్ధం చేసినట్టు అని పేర్కొన్నారు.కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
మంగళవారం 27 జనవరి 2026

## పశు వైద్యశాల డాక్టర్ పెంటయ్యకు ఉత్తమ సేవ పురస్కారం



**కోదాడ,జనవరి26(నినాదం):** కోదాడ పట్టణ ప్రాంతీయ పశు వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ పెంటయ్య చేసిన సేవలకు గాను జిల్లా కలెక్టర్ చేతుల మీదగా ఉత్తమ సేవా పురస్కారం అందు కున్నారు. ఇప్పటికే 16 అవార్డుల ను పెంటయ్య అందుకున్నారు. 11 జిల్లా అవార్డులు నాలుగు రాష్ట్ర స్థాయి అవార్డులు కాగా ఒకసారి కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉత్తమ పశువైద్యాధికారిగా అవార్డులు దక్కాయి.

## రగ్బీ క్రీడలో రాష్ట్రస్థాయికి నల్లబెల్లి బాలిక ఎంపిక



**నల్లబెల్లి, జనవరి 26 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన రామిని అర్చన ,వెంకటేష్ దంపతుల పెద్ద కుమార్తె స్నేహిత ఇటీవల జిల్లా స్థాయి రగ్బీ పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికై మండలానికి గర్వకారణంగా నిలిచింది. బాలిక సాధించిన ఈ విజయానికి స్థానికంగా అభినందనల వెల్లువెత్తింది. రాష్ట్రస్థాయికి ఎంపికైన స్నేహితను మండలఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సోమవారం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు నీల వెంకటేశ్వర్లు గుప్తా బాలికకు నగదు పారితోషికాన్ని అందజేశారు. అనంతరం మాట్లాడుతూ క్రీడల్లో రాణించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా ఉన్నత స్థాయికి ఎదగగలరని స్నేహిత నిరూపించిందని అన్నారు. భవిష్యత్తులో స్నేహిత జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రగ్బీ క్రీడలో ప్రతిభ చూపి నల్లబెల్లికి, తన తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడాకారులను ప్రోత్సహించాల్సిన బాధ్యత సమాజానిదేనని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మురికి రవీందర్, యువజన సంఘం అధ్యక్షుడు రాముని సంతోష్, గంగిశెట్టి శ్రీనివాస్ గుప్తా, పురం సతీష్, పుల్లూరి శివప్రసాద్, రామిని చంద్రమౌళి, అరుణ, వెంకటేష్ తదితరులు పాల్గొని బాలికకు శుభాకాంక్షలు తెలిపారు.

**బీజేపీ ఆధ్వర్యంలో స్నేహితకు అభినందనలు**

రగ్బీ క్రీడలో రాష్ట్రస్థాయికి ఎంపికైన సందర్భంగా మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో స్నేహితను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు తడుక వినయ్ గౌడ్ మాట్లాడుతూ,పాఠశాల స్థాయి నుంచే క్రీడల్లో ప్రతిభ చూపుతూ రాష్ట్రస్థాయికి ఎదగడం అభినందనీయమని అన్నారు. స్నేహిత మరింత కృషితో భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షిస్తూ బీజేపీ శ్రేణులు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి క్రీడాకారులు ఎదగడం యువతకు ప్రేరణగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల, గ్రామస్థాయి బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కోతులారాంలో వివాదం

### -భార్యాభర్తల బంధానికి అడ్డుగా నిలిచిన గోడ



**మునుగోడు, జనవరి 26 (నినాదం):** మునుగోడు మండలం కోతులారం గ్రామానికి చెందిన, ప్రజా అభ్యుదయ వాది, ప్రజా పంథా నాయకుడు, స్వతంత్ర సమర యోధుడు కామ్రేడ్ వట్టికోటి నరసింహ 2001 సంవత్సరంలో అమరత్వం పొందడం జరిగింది. ఆయన బ్రతికి ఉన్న కాలంలో గ్రామాభివృద్ధికి, ప్రజాసేవకు ఎనలేని సేవలు అందించారు. కోతులారం గ్రామ ప్రజల హృదయాల్లో ఆయన చిరస్మరణీయ యోధుడిగా నిలిచిపోయారు. ఆయన స్మారకార్థంగా గ్రామ ప్రజల సహకారంతో ఒక స్థూపం (సమాధి స్థలం) నిర్మించబడింది. ఆదివారం ఆయన ధర్మపత్నీ వట్టికోటి లింగమ్మ పరమపదించారు. ఆమెను తన భర్త వట్టికోటి నరసింహ సమాధి పక్కనే సమాధి చేయాలని గ్రామ ప్రజలు ఆకాంక్షించారు. భార్యాభర్తల బంధాన్ని గౌరవిస్తూ, భర్త సమాధి పక్కన భార్య శవాని కూడా సమాధి చేస్తే ఇద్దరిని ఒకే ప్రదేశంలో సమాధి చేసినట్టు ఉంటుందని వారి ఇరువురి ఆత్మలకు శాంతి కలుగుతుందని, గ్రామస్తులు అభిప్రాయ పడ్డారు. అయితే, ఇక్కడే ఒక సమస్య ఎదురయింది. ఆ సమస్య ఏంటిది అంటే, ఆ సమాధి ఉన్న స్థలం ప్రస్తుతం పొదిళ్ల కనక రత్నం హైదరాబాద్ నివాసి పేరిట పట్టా (చట్టబద్ధ హక్కు) ఉన్న భూమిగా పేర్కొనబడింది. ఆయన రిజిస్ట్రేషన్‌కు ముందే నరసింహ సమాధి నిర్మించబడిందని గ్రామస్తులు తెలిపారు. ఇప్పుడు లింగమ్మ సమాధి కూడా అక్కడే నిర్మించాలని గ్రామ ప్రజల అంటున్నారు. కానీ భూమి యజమాని మాత్రం అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అధికారులు అక్కడికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. భూమి యజమాని మాత్రం గోడ లోపలికి ఎవ్వరు రాకూడదని తెలిపారు. గ్రామంలో పెద్దమనుషుల సమక్షంలో చర్చలు చేయగా, చివరికి చర్చల అనంతరం, గోడ లోపల కాకుండా గోడ వెలుపల ప్రాంతంలో సమాధి నిర్మించుకోవాలని సూచించడం తో గ్రామ ప్రజలు లింగమ్మ సమాధి నిర్మాణం తన భర్త అయినా నరసింహ సమాధి పక్కన కాకుండా గోడ అవతల భాగాన చేపట్టారు. ఈ సంఘటన గ్రామంలో భావోద్వేగ పరిస్థితిని సృష్టించింది. ఒకవైపు చట్టపరమైన భూమి హక్కులు, మరోవైపు గ్రామ ప్రజల గౌరవం, జ్ఞాపకం, భార్యాభర్తల బంధానికి ఇచ్చే ప్రాధాన్యం ఈ రెండింటి మధ్య తలెత్తిన సంఘర్షణగా ఈ విషయం నిలిచింది. వట్టికోటి నరసింహలింగమ్మ దంపతుల సేవాభావం, త్యాగానికి ప్రతీకలు కాగా, వారి ఇద్దరి సమాధులు ఒకే దగ్గర ఉంటే వాళ్ల ఆత్మకు శాంతి కలుగునని వారి సమాధులు వేరు, వేరు చేయడం చాలా బాధాకరమని, వారి సమాధులకు అడ్డం ఈ గోడే కారణమని ఈ వివాదం వారి జ్ఞాపకాలపై గోడల నిలిచిందని అన్నారు.

## పచ్చదనాన్ని కాపాడ్తామని కెవిఎం డిగ్రీ కళాశాలలో పుడమి తల్లికి ప్రతిజ్ఞ



**మిర్యాలగూడ జనవరి 26(నినాదం):** స్థానిక కెవిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పుడమి తల్లికి ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ కడ్తాల్, కమిషనరేట్ ఆఫ్ కాలేజీయేట్ ఎడ్యుకేషన్, హైదరాబాద్ వారి మధ్య జరిగిన అవగాహనా ఒప్పందం మేరకు కమీషనర్ ఆదేశాల మేరకు కళాశాలలోని అతి ప్రాచీన రావిచెట్టు(ఫైకస్ రెలిజియోసా) తల్లి చెట్టుగా గుర్తించి పుడమి తల్లికి ప్రతిజ్ఞ నిర్వహించారు. కళాశాలలో గాని, తమ తమ ఇంటి వద్ద ప్లాస్టిక్ వాడకుండా ఉండి ప్లాస్టిక్ రహిత సమాజాన్ని ఏర్పాటు చేయడానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. మొక్కలను పెంచి, పచ్చదనాన్ని వ్యాపింపజేసి పర్యావరణ సమతౌల్యాన్ని కాపాడి, పుడమితల్లి రుణాన్ని తీర్చుకుంటామని ప్రతిజ్ఞ చేసారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మల్గిరెడ్డి భీమార్జున రెడ్డి, గ్రీనరి నోడల్ అధికారి నాగరాజు, కళాశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పూనుకోవాలి

**-గణతంత్ర వేడుకల్లో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి హెచ్చరిక**



**నల్లబెల్లి, జనవరి 26 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించు కొని ప్రతి భారతీయుడు రాజ్యాంగ పరిరక్షణకు పూనుకోవాల్సిన అవసరం ఉందని, లేకపోతే రాజ్యాంగం నిర్వీర్య మయ్యే ప్రమా దం ఉందని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి హెచ్చరించారు మండల కేంద్రంలో గణతంత్ర దినో త్సవం సందర్భం గా వివిధ ప్రాంతాల్లో త్రివర్ణ పతాకావిష్కరణకు ముందు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిం చారు. అనంతరం నల్లబెల్లి బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో కుమారస్వామి మాట్లాడారు. భిన్న జాతులు, మతాలు, వర్గాలు కలసి స్వచ్ఛందంగా అంగీకరించిన మతాతీత రాజ్యాంగ వ్యవస్థకు నేడు తీవ్రమైన ప్రమాదం ఏర్పడిందని అన్నారు. బీజేపీ మోడీ ప్రభుత్వం మత ప్రాతిపదికన దేశాన్ని విభజించే విద్వేషపూరిత రాజకీయాలకు కుట్ర పన్నుతోందని ఆరోపించారు. ప్రతి మనిషికి మత విశ్వాసాలు ఉంటా యని, అవి పూర్తిగా వ్యక్తిగతమైనవని రాజ్యాంగమే స్పష్టంగా పేర్కొంటుందని గుర్తు చేశారు. రాజ్యాంగ పదవుల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, అధి కారులు, న్యాయస్థానాల అధిపతులు మత సంబంధిత కార్యక్రమాల్లో పాల్గొం టూ రాజ్యాంగ సూత్రాలను ఉల్లంఘిస్తు న్నారని విమర్శించారు. రాజ్యాంగం పేర్కొన్న విద్య, ఆరోగ్యం, ఉపాధి, సమానత్వం, లౌకికత వంటి ఉన్నతమైన విలువలను పాలకులు నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. నాటి యూపీఏ ప్రభుత్వానికి మద్దతిచ్చిన కమ్యూనిస్టు పార్టీల ఒత్తిడి ఫలితంగానే 2005లో సమాచార హక్కు చట్టం, వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ చట్టం, ఆదివాసీ గిరిజనులకు అటవీ హక్కుల చట్టం వంటి కీలక చట్టాలు రూపుదిద్దుకు న్నాయని తెలిపారు. నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రభుత్వం ఈ చట్టాల ను అమలు చేయడానికి ముందుకు వచ్చిందని గుర్తు చేశారు. నేడు ప్రధాని మోడీ ప్రభుత్వం శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో రైతు వ్యతిరేక విత్తన బిల్లు, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ల బిల్లులను తీసుకురావడమే కాకుండా, మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చే ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. మహాత్మా గాంధీ పేరును తొలగించి, జి.వి.బి. రామ్ పేరును చేర్చి, ఉపాధి హామీ చట్టాన్ని ఒక సాధారణ స్కీంలా మార్చారని విమర్శించారు. వంద రోజుల ఉపాధి హామీని 125 రోజులకు పెంచిన ట్లు చెబుతూ వ్యవసాయ కూలీలను మభ్యపెట్టే ప్రయత్నం జరుగుతోందని అన్నారు. వాస్తవానికి ఉపాధి హామీ పథకానికి అవసరమైన నిధుల్లో 90 శాతం కేంద్ర ప్రభుత్వమే సమకూర్చాల్సి ఉండగా, కేవలం 10 శాతం మాత్రమే రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లిస్తున్నాయని వివరించారు. ఈ చట్టాన్ని మార్చి నిధుల భారం రాష్ట్ర ప్రభుత్వాలపై మోపే విధంగా 60 శాతం కేంద్రం, 40 శాతం రాష్ట్రాలు భరించాలనే విధానాన్ని తీసుకువచ్చారని తెలిపారు. దీని వల్ల తెలంగాణ వంటి రాష్ట్రాలపై వేల కోట్ల రూపాయల ఆర్థిక భారం పడుతుందని, ఇప్పటికే ఉద్యోగుల జీతాలకే ఇబ్బంది పడుతున్న రాష్ట్ర ప్రభుత్వంపై మరో రూ.13 వేల కోట్ల భారం మోపే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ఈ భారాన్ని రాష్ట్రాలు భరించలేకపోతే ఆ నెపాన్ని రాష్ట్ర ప్రభుత్వాలపై నెట్టేసి ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయాలనే కుట్ర ఇందులో దాగి ఉందని ఆరోపించారు. ఉపాధి హామీ చట్టం ప్రకారం కేంద్ర ప్రభుత్వమే పూర్తి నిధులను సమకూర్చే విధంగా చట్టాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మెలో వ్యవసాయ కూలీలు, రైతులు, సంఘటిత అసంఘటిత కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని మోడీ ప్రభుత్వాన్ని ప్రతిఘటించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగెల్లి జ్యోతి ప్రకాష్, మాజీ సర్పంచ్ నానబోయిన రాజారాం, మాజీ ఎంపిటీసీలు జన్ను జయరావు, వై నాల వీరస్వామి, వార్డు సభ్యులు కనుక నవీన్, సామల రాజు, సామల దేవేందర్, సామల సునీల్, కనకం రాజశేఖర్, మహేష్, జన్ను ప్రకాష్, పరికి కోర్నేలు, నాగెల్లి సురేష్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**నల్లబెల్లి, జనవరి 26 (నినాదం ):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొనిమండలంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ, కార్యాలయంలో నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నియోజకవర్గ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సాధన కోసం అనేక మంది మహనీయులు చేసిన త్యాగాలు, వారి జీవిత పోరాట స్ఫూర్తి ప్రతి భారతీయునికి ఆదర్శమని అన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి నేటికి 77 సంవత్సరాలు పూర్తయ్యాయని, ఆనాటి నాయకులు దేశాన్ని అణచివేత, హక్కుల లేమి నుంచి సమానత్వం, న్యాయ పాలన దిశగా మలిచారని గుర్తు చేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగ రూపకల్పనకు డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్‌గా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చేసిన సేవలు అనిర్వచనీయమని అన్నారు. సమతా, సమానత్వం, న్యాయం వంటి విలువలను కేంద్రంగా చేసుకొని రాజ్యాంగాన్ని రూపొందించిన ఆయన ఆలోచనా విధానం ఎప్పటికీ మరువలేనిదని పేర్కొన్నారు. నేడు ప్రపంచంలోని పలు దేశాలు భారత రాజ్యాంగంలోని అనేక అంశాలను ఆదర్శంగా తీసుకొని తమ పాలన సాగిస్తున్నాయని, ఇది ప్రతి భారతీయుడికి గర్వకారణమని అన్నారు. దేశానికి సేవ చేయాలనే స్ఫూర్తి, సమాజంలో సమానత్వం తీసుకురావాలనే సంకల్పం డాక్టర్ అంబేద్కర్ ఆలోచనలలో ప్రతిఫలించిందని చెప్పారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వంటి మహనీయుల ఆశయాలు, ఆలోచనలను కార్యరూపంలోకి తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ విలువలను కాపాడుకుంటూ ప్రజాస్వామ్య పరిరక్షణకు అందరం కట్టుబడి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్, మండల పార్టీ అధ్యక్షులు, పాక్స్ చైర్మన్, మాజీ ఎంపీపీ, మండల పార్టీ నాయకులు, క్లస్టర్ బాధ్యులు, గ్రామ శాఖ నల్లబెల్లి గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, మాజీ సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పార్టీ నాయకులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు. దేశభక్తి నినాదాల మధ్య కార్యక్రమం ఉత్సాహంగా సాగింది.

## బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**-రాజ్యాంగ విలువల పరిరక్షణకు కట్టుబాటు, వికసిత్ భారత్ నిర్మాణానికి పిలుపు.**

**-బీజేపీ నల్లబెల్లి మండల కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ**



**నల్లబెల్లి, జనవరి 26 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల కార్యాలయంలో బీజేపీ మండల అధ్యక్షుడు తడుక వినయ్ గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతం ఆలపించి దేశభక్తి భావాలను చాటుకున్నారు. ఈ సందర్భంగా వినయ్ గౌడ్ మాట్లాడుతూ మండల ప్రజలందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారత రాజ్యాంగం ఆమోదించబడిన ఈ రోజు ప్రతి భారతీయునికి గర్వకారణమని పేర్కొన్నారు. భారతదేశ పాలనకు ఆధారభూతమైన రాజ్యాంగాన్ని రూపొందించిన బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ,దార్శనిక కృషికి ఈ సందర్భంగా హృదయపూర్వక నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపారు.

భారత గణతంత్ర రాజ్య ఆవిర్భవానికి కారణమైన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ఈ రోజు స్మరించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. వారి త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని పేర్కొన్నారు. భారతీయుల ఆశలు, ఆకాంక్షలకు ప్రతీకగా నిలిచిన మన రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, ప్రజాస్వామ్య విలువలకు బీజేపీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని వినయ్ గౌడ్ స్పష్టం చేశారు. ఈ గౌరవప్రదమైన రోజున రాజ్యాంగంలోపొందుపరచబడిన ప్రజాస్వామ్య నైతికతను కాపాడుకుం టామని, ప్రజాసేవే లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతోందని, వికసిత్ భారత్ లక్ష్య సాధనకు ప్రతి కార్యకర్త, ప్రతి పౌరుడు తన వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. దేశ ఐక్యత, సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా బీజేపీ పనిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జిల్లా నాయకులు తడుక అశోక్ గౌడ్, పెరుమాండ్ల కోటి, వల్లే పర్వాతలు, మండల ఉపాధ్యక్షులు భూక్యా మైభూ, సింగిరెడ్డి యాదగిరి, కోశాధికారి మురికి మనోహర్, మండల నాయకులు కొండ్లె రమేష్, తిమ్మాపురం శివ, చుక్క శ్రీకాంత్, గుండబోయిన నవీన్, కొనుకటి సుధాకర్, భగవాన్, జన్ను మధు, కిషన్ తదితరులు పాల్గొన్నారు. దేశభక్తి నినాదాలు, జాతీయ గీతాల మధ్య జరిగిన ఈ వేడుకలు ఉత్సాహభరితంగా సాగాయి.

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**నల్లబెల్లి, జనవరి 26 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోదేశానికి రాజ్యాంగం అమల్లోకి వచ్చిన సందర్భంగా నిర్వహించే 77వ గణతంత్ర దినోత్సవాన్ని మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా సంస్థలు, కార్యాలయ సముదా యాలు దేశభక్తి వాతావరణంలోముస్తాబయ్యాయి. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి భారత రాజ్యాంగ విలువలకు అంకితభావాన్ని ప్రకటించారు. మండల తాహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ ముప్పు కృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా, మాట్లాడుతూ,ప్రజాసేవే లక్ష్యంగా పనిచేయాల్సిన బాధ్యత ప్రతి ప్రభుత్వ ఉద్యోగిపై ఉందని, రాజ్యాంగం కల్పించిన హక్కులు ప్రజలకు సమానంగా అందేలా అధికారులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖకు చెందిన సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నల్లబెల్లిపోలీస్ స్టేషన్‌లో ఎస్సై గోవర్ధన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ,శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన కర్తవ్యమని పేర్కొన్నారు. రాజ్యాంగ పరిరక్షణలో పోలీస్ శాఖ పాత్ర కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఎంపీడీవో కార్యాలయం లో ఎంపీడీవో , జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా , మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రజలకు సేవలు అందించడంలో రాజ్యాంగ ఆత్మను ప్రతిబింబించేలా అధికారులు పని చేయాలని సూచించారు. మండల అభివృద్ధి లక్ష్యాల సాధనకు సమష్టి కృషి అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. మండల మదర్ తెరిసా సమైక్య మండలి కార్యాలయంలో ఏపీఎం సుధాకర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మహిళా సంఘాల బలోపేతం, స్వయం ఉపాధి కార్యక్రమాలు, పేదల సాధికారతలో సమైక్య మండలి కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. రాజ్యాంగం మహిళలకు కల్పించిన హక్కులపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో సమైక్య మండలి సిబ్బంది పాల్గొన్నారు. మండల గ్రంథాలయంలో రాపాల లక్ష్మీనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూడ దేశాభివృద్ధికి విద్య, జ్ఞానం కీలకమని, యువత రాజ్యాంగ విలువలను అధ్యయనం చేసి అవి జీవితంలో అమలు చేయాలని పిలుపునిచ్చారు.

## జాతీయ జెండా ఆవిష్కరించిన జివి రామకృష్ణ రావు



**కరీంనగర్, జనవరి 26(నినాదం)** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ లో ఘనంగా జరిగాయి. చింతకుంటలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణ రావు జాతీయ జెండా ఆవిష్కరించి జాతీయ గీతం ఆలపించారు. మరో వైపు ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంపు కార్యాలయంలో నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ జాతీయ జెండా ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. భారత్ మాతాకి జై, బోలో స్వాతంత్ర భారత్ కి జై నినాదాలు చేశారు. స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న మహనీయులను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, బిఆర్ఎస్ మైనారిటీ అధ్యక్షులు షౌకత్,టీఆర్ఎస్ వి జిల్లా సమన్వయకర్తలు , మధుసూదన్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవ పురస్కారం అందుకున్న నాంపల్లి సిఐ దూది రాజు



**మునుగోడు, జనవరి 26 (నినాదం):** శాంతి భద్రత పరిరక్షణలో అంకితభావంతో పనిచేస్తూ, వృత్తి పరంగా ప్రతిభను కనబడుచినందుకు మునుగోడు నియోజకవర్గం, నాంపల్లి మండల సర్కిల్ ఇన్స్పెక్టర్ దూది రాజుకు జిల్లా యంత్రాంగం అభినందించింది. 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా, నల్గొండ లోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన సమావేశంలో, కలెక్టర్ బడుగు చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ చేతుల మీదుగా ఉత్తమ సేవ ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. నాంపల్లి సర్కిల్ ల్యాండ్ అండ్ ఆర్డర్ ను సమర్థవంతంగా, నిర్వహించినందుకు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ అంకితభావంతో విధులను నిర్వహించడం, తన పరిధిలోని నేరాలను అదుపు చేయడంలో కీలక పాత్ర పోషించడం లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఈ గౌరవం దక్కింది. సిఐ రాజు మాట్లాడుతూ, తన విధి నిర్వహణను గుర్తించి ఈ పురస్కారాన్ని అందించినందుకు జిల్లా ఉన్నత అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు తనపై బాధ్యతను మరింత పెంచిందని భవిష్యత్తులో ప్రజలకు మెరుగైన సేవలందిస్తానని అన్నారు. ఉత్తమ పురస్కారం అందుకున్నందుకు తోటి అధికారులు స్థానిక నేతలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## అధికారులకు ఉత్తమ సేవా పురస్కారాలు



**కోదాడ,జనవరి 26(నినాదం):** కోదాడ ఆర్డీఓగా విధులు నిర్వహిస్తున్న సూర్యనారాయణకు మరోసారి ప్రతిష్టాత్మక ఉత్తమ సేవా అవార్డు వరించింది. సోమవారం నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును స్వీకరించారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలులో సమర్థత, ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుదనం, ఎన్నికల నిర్వహణ, భూ పరిపాలన, రెవెన్యూ వ్యవహారాల్లో నిష్పక్షపాత వైఖరితో పనిచేసినందుకు గాను సూర్యనారాయణ సేవలను జిల్లా యంత్రాంగం గుర్తించింది.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
మంగళవారం 27 జనవరి 2026

## సర్పంచ్ కర్రోళ్ళ స్వప్న భాస్కర్‌కు ఘన సన్మానం



**వనపర్తి ప్రతినిధి, జనవరి 26 (నినాదం)** గోపాల్ పేట సర్పంచ్ కర్రోళ్ళ స్వప్న భాస్కర్ ను సోమవారం సత్యాశోదక్ సమతా సమాజ్ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. నూతనంగా సర్పంచ్ గా ఎన్నికైన సందర్భంగా కర్రోళ్ళ స్వప్న భాస్కర్ ను శాలువాలతో సన్మానించి మహనీయుల చిత్రపటాన్ని జ్ఞాపికగా అందజేశారు. సత్యశోధక్ సమత సమాజ సంఘాన్ని విస్తృతపరచడంలో తన వంతు పాత్ర నిర్వహిస్తానని ఆమె ప్రోత్సహించారు. నాగర్ కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మండలం మల్లేశ్వరం గ్రామానికి చెందిన సంఘం శ్రేయోభిలాషి రమేష్ తల్లికి కంటి ఆపరేషన్ చేయించే బాధ్యత తీసుకుంటానని సర్పంచ్ మాట ఇచ్చారు. కార్యక్రమంలో సత్యశోధక్ సమత సమాజ్ సంఘం ఫౌండర్ టీం సభ్యులు శ్రీను, మద్దిలేటి, కురుమూర్తి, ప్రశాంత్, బిబి లు ఉన్నారు

## ఖానాపురంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కోదాడ, జనవరి 26 (నినాదం):** ఖానాపురం గ్రామంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి అక్షయ తేజ జాతీయ జెండాను ఆవిష్కరించారు అనంతరం గీతాలాపన చేశారు. గ్రామ సర్పంచ్ కంటు లాజర్ ఉపసర్పంచ్ గింజుపల్లి జగన్ మాట్లాడుతూ... రాజ్యాంగం యొక్క విలువలను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని సూచించారు. ప్రపంచంలోనే భారత దేశ రాజ్యాంగానికి గొప్ప స్థానం ఉందన్నారు. మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఇటీవల గ్రామంలో నిర్వహించిన కబడ్డీ పోటీలకు సంబంధించి మొదటి ,రెండవ, మూడవ, నాలుగవ గెలుపొందిన టీములకు ప్రైజ్ మనీని అందించారు.అనంతరం గ్రామానికి చెందిన ఆలేటి సైదులు మహనీయుల యొక్క చిత్రపటాలను గ్రామపంచాయతీకి అందించారు. మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన సైదులు గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు అభినందించారు. అనంతరం జనవరి 26న పురస్కరించుకొని విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీలకు సంబంధించి బహుమతులను విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు శర్మ ఆహ్వానం మేరకు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గింజుపల్లి రఘు, ఉయ్యాల వీరయ్య గౌడ్,పంచాయతీ కార్యదర్శి అక్షయతేజ,వార్డు మెంబర్ శీలం శ్రావణి నాగేంద్రబాబు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## చారిత్రక సంపద, సంస్కృతిని పరిరక్షించేందుకు ‘మేరా గావ్.. మేరా ధరోవర్‘ -ఎంపీడీవో.. హరి సింగ్ నాయక్



**కోదాడ,జనవరి 26(నినాదం):**
గ్రామాల్లోని చారిత్రక సంపద, సంస్కృతిని పరిరక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం ‘మేరా గావ్.. మేరా ధరోవర్‘ (నా గ్రామం.. నా వారసత్వం) కార్యక్రమం ద్వారా పురాతన కట్టడాల వివరాలను సేకరిస్తోందనీ ఎంపీడీవో హరి సింగ్ నాయక్ తెలిపారు. సోమవారం శాంతినగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు.... గ్రామ సభల ద్వారా పురాతన దేవాలయాలు, గడిలు, ఇతర కట్టడాలను గుర్తించి, వాటి ఫోటోలతో సహా సమగ్ర సమాచారాన్ని సమర్పించాలని సర్పంచులకు కార్యదర్శులకు సూచించారు. ఈ కట్టడాలను గుర్తించి పర్యాటక కేంద్రాలుగా మార్చడం లేదా మరమ్మత్తులు చేయించడం వంటివి ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. అనంతరం శాంతినగర్ గ్రామంలోని పలు సమస్యలపై చర్చించారు.ఈ సమావేశంలో సర్పంచ్ వాడకొప్పుల ఉమా, ఉప సర్పంచ్ స్వాతి, పాలకవర్గ సభ్యులు. మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, పుల్లారెడ్డి, గోపాల్ రెడ్డి ,అఫ్జల్ , పాకనాటి వెంకట్ రెడ్డి గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు

## నంది అవార్డు అందుకున్న రేపాకుల నరేష్

**కోదాడ,జనవరి 26(నినాదం):**



మెగా బ్లడ్ డొనేషన్ ట్రస్ట్, హెల్పింగ్ హాండ్స్ ట్రస్ట్ ద్వారా సేవలను అందిస్తున్న కోదాడ పట్టణానికి చెందిన రేపాకుల నరేష్ కు రుద్ర హెల్పింగ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో అందించారు. హైదరాబాదులో ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో యాక్టర్ షమీర్, డిప్యూటీ కమిషనర్ తేజావత్ రాందాస్ చేతుల మీదగా నరేష్ కు ఈ అవార్డు బహూకరించారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఫౌండేషన్ ఎండి రుద్ర శ్రీనివాస్ పేర్కొన్నారు.

## రైస్ మిల్లర్స్ అసోసియేషన్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**మిర్యాలగూడ జనవరి 26 (నినాదం):**
మిర్యాలగూడ పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో సోమవారం 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.మిల్లర్స్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం టి టి కోర్ట్ లను మిల్లర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్ ప్రారంభించారు.ఈ కార్యక్రమము లో రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ రేపాల మధుసూదన్, మిల్లర్స్ ఉపాధ్యక్షులు గోళ్ళ రామ్ శేఖర్, కార్యదర్శి వెంకటరమణ చౌదరి (బాబి) రెండవ కార్యదర్శి పోలిశెట్టి ధనుంజయ,కోశాధికారి గందె రాము, మాజీ అధ్యక్షులు గార్లపాటి దనమల్లయ్య, కర్నాటి లక్ష్మీనారాయణ,మాజీ కార్యదర్శి డాక్టర్ బందారు కుశలయ్య, రేపాల అంతయ్య, గుడిపాటి శ్రీనివాస్, జయిని ప్రకాష్ రావు,సహచర రైస్ మిల్లర్స్ తదితరులు పాల్గొన్నారు.

# క్షయ రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం



**వనపర్తి ప్రతినిధి, జనవరి 26 (నినాదం) :**
ఇంటెన్సిఫైడ్ టిబి ముక్త భారత్ అభియాన్ (07 డిసెంబర్ 2024 నుండి 17 మార్చి 2025 వరకు ) లో భాగంగా ాాతీఅటఅఎఖుశ్రీ ×త్వశ్రీశ్రీఅస్త్రవఅఎవ టెక్నాలజీ ద్వారా 1 లక్ష 70 వేల టిబి అనుమానిత కేసులను గుర్తించగా వారిలో 339 మందిని నోటిఫై చేయడం జరిగిందని, వీరికి జూ= ద్వారా పోషణ కిట్లు, ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు.సమాజంలో పుట్టిన ప్రతి బిడ్డ ప్రభుత్వ పరంగా ప్రపంచంతో పోటీపడే స్థాయిలో ఎదగాలనే ఉద్దేశంతో ప్రతి నియోజికవర్గానికి యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ ను మంజూరు చేయడంలో భాగంగా జిల్లాలో రూ.200 కోట్ల అంచనాతో ఒక స్కూల్ మంజూరు అయిందని తెలిపేందుకు సంతోషిస్తున్నామన్నారు. అదేవిధంగా వనపర్తి జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్, జూనియర్ కళాశాలలకు సరి కొత్త భవనాల కోసం రూ.47 కోట్ల 50 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగింద న్నారు. ఇట్టి పనులు వేగంగా ముందుకు వెళుతున్నాయన్నారు. మధ్యాహ్న భోజనం వంట వండే వారితో పాటు బడి పిల్లల ఆరోగ్య సంరక్షణ కొరకు జిల్లాలోని 497 పాఠశాలలలో మధ్యాహ్న భోజనాన్ని ్రూ+ గ్యాస్ ద్వారా వంట చేయడానికి రూ.10 లక్షల 93 వేల నిదులు మంజూరు చేయడం జరిగిందన్నారు. 2025–26 సంవత్సరానికి గాను ర్యాంకింగ్ లో వనపర్తి జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానాన్ని సాదించిందని తెలియ జేయడానికి సంతోషిస్తున్నానన్నారు. జిల్లాలో ఒక సరికొత్త కేంద్రీయ విద్యాలయము మంజూరైందని చెప్పడానికి సంతోషిస్తున్నానని, ఇట్టి కేంద్రీయ విద్యాలయములో వచ్చే విద్యా సంవత్సరం నుంచి తరగతులు ప్రారంభమౌతాయన్నారు. 10 వ తరగతిలో ఉత్తీర్ణత శాతాన్ని పెంచడానికి జిల్లా లోని అన్ని హైస్కూలల్లో ఉదయం, సాయంత్రం ఒక గంట అదనంగా స్పెషల్ క్లాసులు నిర్వహించడం జరుగుతుందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి ద్వారా వనపర్తి జిల్లాలో 333 పాఠశాలలలో మౌలిక సదుపాయాలు కల్పించుటకు రూ.13 కోట్ల 18 లక్షలు కేటాయించడం జరిగిందన్నారు. అదేవిధంగా గురుకుల వసతి గృహాలలో ఉండే విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని, వసతులను కల్పించాలనే లక్ష్యంతో ఈ ప్రభుత్వం 50 శాతం డైట్ చార్జెస్, 215 శాతం కాస్మోటిక్ చార్జీలను పెంచడం జరిగిందన్నారు. పీఎంశ్రీ నిధులతో వనపర్తి పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలికల కళాశాల వసతిగృహం నిర్మాణం కొరకు కోటి రూపాయలు నిధులు మంజూరై పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. కస్తుర్బా గాంధీ బాలికా విద్యాలయం విద్యార్థులకు ఇంటర్మీడియట్ విద్య అనంతరం ఐ.ఐ.టి, నీట్ కొరకు వనపర్తి, అమరచింత, గోపాలపేట కెజిబివిలను ఎంపిక చేయడం జరిగిందని చెప్పారు.

**భూభారతి**
రైతుల భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలనే దృఢ సంకల్పంతో ఈ ప్రజా ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, జిల్లాలో ఇప్పటివరకు 2114 దరఖాస్తులను స్వీకరించగా, 1450 దరఖాస్తులను ఆమోదించడం ద్వారా ప్రజల యొక్క సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. జిల్లాలోని రేవల్లి, ఏదుల, శ్రీరంగాపూర్ మండలాలలో సరికొత్త తహశీల్దార్ కార్యాలయాల నిర్మాణం కొరకు రూ.96 లక్షల నిధులు మంజూరై పనులు ప్రారంభమై చివరి దశలో ఉన్నాయన్నారు.జిల్లాలో మెరుగైన శాంతిభద్రతల కల్పనలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు చేసి జిల్లాలోని అన్ని మండలాలలో (2049) జజుఒ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయడం జరుగుతున్నదని, షీ టీమ్ ల ద్వార మహిళల రక్షణకు భరోసా కల్పిస్తున్నారని చెప్పారు. సైబర్ క్రైమ్ ఏర్పాటు చేసి జిల్లాలో ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా అవగాహన కల్పిస్తూ సైబర్ నేరాలను అరికట్టడం జరుగుతున్నదన్నారు. షీ టీంల ద్వారా మహిళల రక్షణకు భరోసా ఉద్దేశంతో మొత్తం 95 అవగాహన సదస్సులు నిర్వహించి 15500 మంది విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి ఇప్పటివరకు మొత్తం 73 కేసులు నమోదు చేసి 113 మందిని అరెస్టు చేయడం జరిగిందని, దీని ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రభుత్వ ఆదాయానికి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. మైనర్ డ్రైవింగ్ చేస్తూ వాహనాలు నడిపిన 1560 మంది పిల్లల తల్లిదండ్రులకు జరిమానాలు విధించి, కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగిందని, చిన్నారుల భద్రతే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టి తల్లిదండ్రుల్లో బాధ్యతా భావం పెరిగేలా అవగాహన కల్పించడం జరిగిందన్నారు.

**–బాల్య వివాహాల నిర్మూలనకు ప్రత్యేక కృషి**
బాల్య వివాహాలను అరికట్టేందుకు గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి బాల్య వివాహాల చెడు పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించి అనేక బాల్య వివాహాలను నిలిపివేయడంలో పోలీసు శాఖ కీలక పాత్ర పోషించిందన్నారు. వనపర్తి జిల్లాలో నిర్వహించిన లోక్ అదాలత్ ద్వారా 5 వేలకు పైగా కేసులు పరిష్కరించడం జరిగిందని, న్యాయం అందిస్తూ ప్రజలకు న్యాయవ్యవస్థపై నమ్మకం పెంచి కోర్టులపై భారం తగ్గించడంలో ఈ కార్యక్రమం కీలకంగా నిలిచిందన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ పాఠశాలల విద్యార్థుల దేశభక్తి, నృత్య సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అదేవిధంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్సును ముఖ్య అతిథులు సందర్శించి ప్రశంసించారు. ప్రభుత్వ విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు, సిబ్బందికి కలెక్టర్, అదనపు కలెక్టర్లు, శాసనసభ్యుల ద్వారా ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగిందని చెప్పారు. ఈ సందర్భంగా మెప్మా సంఘాలకు రూ. 23.14 కోట్ల బ్యాంక్ లింకేజ్ చెక్కును అందజేశారు. జిల్లాలోని టీబీ రోగులకు పౌష్టికాహార కిట్లను అందజేయడం జరిగిందని, అర్హులైన దివ్యాంగులకు ఉపకారణాల పంపిణీలో భాగంగా ఐదు, మూడు చక్రాల స్కూటీలు, నాలుగు లాప్టాప్ లు, రెండు 5జి స్మార్ట్ ఫోన్లు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్య యూత్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**జమ్మికుంట, జనవరి 26 (నినాదం)**
ఏకలవ్య యూత్ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని 16వ వార్డులో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట పట్టణ పరిధిలోని 16 వార్డులోని ఏకలవ్య యూత్ అధ్యక్షుడు లోకిని రాజేష్ ఆధ్వర్యంలో ఘనంగా జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యూత్ అధ్యక్షుడు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మీ అందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు. గణతంత్ర దినోత్సవం భారతదేశ జాతీయ పండుగ భారత రాజ్యాంగం 1950 జనవరి 26న అమల్లోకి వచ్చింది. రాజ్యాంగం భారత దేశానికి అత్యున్నత చట్టం. మన రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం .గణతంత్రం దినోత్సవం మనకు ఐక్యత మరియు సమానత్వం యొక్క సందేశాన్ని ఇస్తుంది. డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ మన రాజ్యాంగ పితామహుడు మనం ఎల్లప్పుడూ మన రాజ్యాంగాన్ని గౌరవించాలి. మనం భారతీయులం అయినందుకు గర్వపడాలి. అని ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎరుకల కుల పెద్దలు కూతాటి రాజయ్య , తిరుపతి సమ్మయ్య, రేవెల్లి సమ్మయ్య, బుచ్చయ్య,తిరుపతి రాజమౌళి, ఎల్లు స్వామి, శ్రీనివాసు, లోకిని రాజయ్య, చిన్న రాజయ్య,గండికోట సమ్మయ్య, పల్లపు రవి, కరుణాకర్ రెడ్డి, తిరుపతి రవీందర్ కూతాటి సారమ్మ , తిరుపతి మంజుల, సుమలత, రేవేల్లి శిరీష ,లోకిని శ్రావణి, కూతాటి మమత రేవెల్లి రాధమ్మ, మరియు నా తోటి యూత్ సభ్యులు రేవెల్లి తిరుపతి, సతీష్, అంజి, రాజ్ కుమార్ మహేష్, వెంకటేష్ రాజేష్, కేంసారపు శంకర్ ,తిరుపతి సంపత్, కుర్ర రాజు, కట్ట వెంకటేష్, లోకిని సురేష్, రాజ్ కుమార్, ఉండాటి అనిల్, అఖిల్, కుర్ర సతీష్, పల్లకొండ మహేందర్,జ. జగిత్యాల్ తదితరులు పాల్గొన్నారు వీరికి పేరుపేరునా నా యొక్క హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తా

-సర్పంచ్ కర్రోళ్ళ స్వప్న భాస్కర్



**వనపర్తి ప్రతినిధి, జనవరి 26(నినాదం)** గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తానని గోపాల్ పేట సర్పంచ్ కర్రోళ్ళ స్వప్నభాస్కర్ అన్నారు. సోమవారం గోపాల్ పేట గ్రామ పంచాయతీలో, బస్టాండ్ ఆవరణలో గాంధీ విగ్రహం ముందు ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. గ్రామ సర్పంచ్ కర్రోళ్ళ స్వప్న భాస్కర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. గ్రామ ఉప సర్పంచ్ కేశవులు అంబేద్కర్, మహాత్మా గాంధీ చిత్ర పటాలకు పూలు వేసి జాతీయగీతం ఆలపించారు.తెలంగాణ తల్లికి పూలమాలలు వేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ 1947ఆగస్టు 15 న స్వాతంత్రం వచ్చినప్పటికీ దాదాపుగా బ్రిటిష్ రాజ్యాంగంతోనే అంటే వారి పరిపాలన విదానంలోనే దేశం కొనసాగిందని, భారత దేశ లిఖితపూర్వక అతి పెద్ద రాజ్యాంగం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 2 సంవత్సరాల11 నెలల 18 రోజులు రాసి 1950 జనవరి 26 న ఆమోదం తెలిపిన సందర్భంగా ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామని చెప్పారు. రాజ్యాంగం అంటే స్వేచ్ఛ, స్వసంత్రం,బావ ప్రకటన స్వేచ్ఛ, పౌరుల హక్కు, ప్రభుత్వ విధానం,ఓటు హక్కు అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, గోపాల్ పేట మండల బీఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ బి.బాలరాజు, టౌన్ ప్రెసిడెంట్ గుండ్రాతి రాజేష్ గౌడ్, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, పార్టీ సీనియర్‌నాయకులు ఎద్దుల గోపాల్, వడ్డే గోపాల్, మన్యం నాయక్, మతిన్, కాంగ్రెస్‌నాయకులు శివన్న, చంద్రశేఖర్, గ్రామ వార్డు సభ్యులు, అఖిలపక్ష నాయకులు. గ్రామ పెద్దలు, ఆశ వర్కర్లు యువకులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్రూం కాలనీలో వీధిలైట్ల ఏర్పాటు



**వనపర్తి ప్రతినిధి, జనవరి 26 (నినాదం):** వనపర్తి జిల్లా కేంద్రంలోని చిట్యాల రోడ్డులో ఉన్న ఆదర్శనగర్ డబల్ బెడ్రూం కాలనీలో సోమవారం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి.కృష్ణ వీధిలైట్లను వేయించారు. డబుల్ బెడ్రూం కాలనీలో చాలాచోట్ల వీధిలైట్లు లేక రాత్రి సమయాల్లో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించారు. కాలనీలో ఎక్కడైతే వీధిలైట్లు లేవో ఆ ప్రాంతాల్లో మున్సిపల్ సిబ్బందిచే కొత్తగా వీధిలైట్లు ఏర్పాటు చేయించారు. స్పందించి కాలనీలో వీధిలైట్లు ఏర్పాటు చేయించడంతో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి.కృష్ణ కు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు బలరాం వెంకటేష్, వినోద్ చారి, మండ్ల రాజు, జమీరుద్దీన్, జర్నలిస్టులు ఎండి.నిరంజన్, ధనుంజయచారి, శ్రీనివాసులు, వెంకటేష్, మైను, మోహన్, సుభాన్, మున్సిపల్ సిబ్బంది కరెంటు రాములు, గణేష్, పాష తదితరులు ఉన్నారు.

## చిత్తశుద్ధితో పని చేసే వారికి గుర్తింపు



**చింతపల్లి, జనవరి 26(నినాదం)** చిత్తశుద్ధి తో పని చేసే ప్రతి ఉద్యోగికి సమాజంలో లభిస్తుందని స్థానిక ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న చెట్టిపల్లి ప్రశాంత్ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కును ప్రోత్సహించినందుకు, కొత్త ఓటర్ల నమోదు, ఎన్నికల నిర్వహణలో కీలక పాత్ర పోషించినందుకు గాను జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రశంసా పత్రాన్ని ఆర్డీవో రమణ రెడ్డి తో కలిసి దేవరకొండ లోని ఆర్డీవో కార్యాలయంలో సోమవారం ఆయన ప్రశాంత్ కు అందజేశారు.ప్రజాస్వామ్య ప్రక్రియను బలోపేతం చేయడంలో, ఓటర్ల భాగస్వామ్యాన్ని పెంచడంలో అంకితభావానికి, కృషికి ఎన్నికల సంఘం గుర్తించి అభినందించడం జరుగుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జమున మాదవరెడ్డి,డిఏఓ అయూబ్, ఎస్ హెచ్ పి హరీష్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సర్పంచ్ ను సన్మానించిన ప్రభుత్వ పాఠశాల బృందం...



**కోదాడ,జనవరి26 (నినాదం):**
వాయిలసింగారం సర్పంచ్ నందిగామ శ్రీనివాసు ను ప్రాథమిక పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అధ్యాపక బృందం సోమవారం ఘనంగా సన్మానించారు. నూతన సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టినందుకు శుభాకాంక్షలు తెలిపారు. రెండు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యను తల్లిదండ్రులకు తెలియజేసి గ్రామంలోని విద్యార్థులు పాఠశాలలో చేరుటకు కృషి చేయాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు చలశానీ శేఖర్ ,పొట్టు శేఖర్ ఉపాధ్యాయులు ఉన్నారు.

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**చింతపల్లి, జనవరి 26 ( నినాదం):** మండలంలోని వివిధ గ్రామాల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ పందల విజయలక్ష్మి, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై ముత్యాల రామ్మూర్తి, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో సుజాత, పిహెచ్సి వద్ద డాక్టర్ శ్రీదేవి, ఎమ్మార్సీ కార్యాలయం వద్ద ఎంఈఓ అంజయ్య, రైతువేదిక వద్ద ఏవో శ్రావణ్ కుమారి, ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సిడిపిఓ సక్కు భాయి, గ్రామపంచాయతీ కార్యాల యం వద్ద సర్పంచ్ శ్వేతా శ్రీనివాస్, పిఏసిఎస్ కార్యాలయం వద్ద చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య,విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద సబ్ ఇంజనీర్ సుధాకర్, హై స్కూల్ వద్ద ప్రధానోపాధ్యాయురాలు రామావత్ లక్ష్మీ, వివిధ గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచులు త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**మిర్యాలగూడ జనవరి 26(నినాదం) :** మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ లో ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, సంస్థలలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. స్థానిక కోర్టు సముదాయంలో ఐదో అదనపు జిల్లా జడ్జి కెవి చంద్రశేఖర్ రావు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పవన్ కుమార్, రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి అరుణ్ తేజ, పోలిస్ సబ్ డివిజన్ లో డిఎస్పీ కె. రాజశేఖర్ రాజు, విద్యుత్ డివిజన్ లో ఎం. శ్రీనివాసచారి, వైద్యరోగ్య కార్యాలయంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ డాక్టర్ గీతవాణి, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ రంగయ్య, తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ పి. శ్రీనివాస్, మండల పరిషత్ లో ఎంపిడిఓ ఎం.శేషగిరిశర్మ, మున్సిపాలిటీలో కమీషనర్ జి. శ్రీనివాస్, ఐసిడిఎస్ మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్టు కార్యాలయంలో సీడీపీఓ రేఖల మమత, కెఎన్ఎం డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎం. భీమార్జున్ రెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ రేపాల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కె. శంకర్ నాయక్, బిఆర్ఎస్ కార్యాలయంలో నియోజకవర్గం ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యేలు పతాకాన్ని ఎగుర వేశారు. మిఠాయిలు పంపిణి చేశారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
మంగళవారం, తెలంగాణ
27 జనవరి 2026


## మహదేవపూర్ చౌరస్తాలో జాతీయ జెండా ఎగురవేసిన జగదీశ్వర్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, జనవరి 26 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మహాదేవపూర్ డివిజన్ చౌరస్తాలో అసోసియేషన్ సభ్యులు గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహాదేవపూర్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన జాతీయ జెండాను జగదీశ్వర్ రెడ్డి ఎగరవేసి జాతీయ గీతాలాపన చేశారు.

## గణతంత్ర వేడుకలలో పాల్గొన్న కొలను హనుమంత రెడ్డి



**కుత్బుల్లాపూర్, జనవరి 26 (నినాదం):** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం, భగత్ సింగ్ నగర్ ఐ ఎన్ టి యు సి నాయకురాలు, గిరి నగర్ పరిధిలోనీ వాసులు ఏర్పాటు చేసిన జాతీయ జెండాను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాలను ఎగరవేశారు.

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవం



**రాజేంద్రనగర్, జనవరి 26 (నినాదం):** రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధి, రాజేంద్రనగర్ డివిజన్ భవాని కాలనీ ప్రేమావతి పేట్ కెన్వర్త్ ప్రావిడెంట్ అపార్ట్మెంట్ ఆవరణలో 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి తో కలిసి జాతీయ పతకాన్ని ఆవిష్కరించిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గము శాసనసభ్యురాలు శ్రీమతి. పి. సబితా ఇంద్రారెడ్డి.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్, జనవరి 26 (నినాదం):** గాజులరామారం డివిజన్ సాబేర్ నగర్, జే ఎన్ ఎన్ యు ఆర్ ఎం కాలనీ, చైతన్య కాలనీ లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా బిజెపి నాయకులు డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేశారు.

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

### పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, జనవరి 26 (నినాదం):** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాలు అత్యంత ఉత్సాహంగా జరిగాయి. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మైలార్?దేవ్?పల్లి ఆటో స్టాండ్ కాటేడాన్ ఆటో స్టాండ్ దుర్గానగర్, నేతాజీ నగర్ ,బుద్వేల్ స్టేషన్, హేమావతి పేట ,గణేష్ నగర్ ఉన్నత ప్రాథమిక పాఠశాలల్లో జరిగిన వేడుకల్లో పాల్గొని జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని, ప్రతి ఒక్కరూ గొప్పగా చదువుకొని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను, బాధ్యతలను ప్రతి పౌరుడు గుర్తెరిగి మెలగాలని ఆయన అన్నారు.



**జిహెచ్ఎంసి శంషాబాద్ జోనల్ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జోనల్ కమిషనర్ చంద్రకళ, శంషాబాద్ డిసి సుమన్ రావు.**

# అన్నదానం మహాదానం

**మహేశ్వరం జనవరి 26 (నినాదం):** లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు సేవా కార్యక్రమానికి పిసిసి సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్ ప్రారంభంలిలి ఆమనగల్లు నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలకు లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు మరోసారి ఆదర్శంగా నిలిచింది. లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో కీ.శే. అయిళ్ల శంకరయ్య గౌడ్ 34వ వర్ధంతి సందర్భంగా కడ్తాల్ బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమాన్ని పిసిసి సభ్యులు, లయన్స్ సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ జి. చెన్నకిషన్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయిళ్ల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ "అన్నదానం మహాదానం" అని అన్నారు. ఆకలితో అలమటిస్తున్న వారికి అన్నం పెట్టడం అత్యంత పుణ్యకార్యమని, ఇటువంటి అన్నప్రసాద కార్యక్రమాల ద్వారా బస్టాండ్?లో ఉన్న ప్రయాణికులు, బాటసారులు, నిరుపేదలు ఎంతో ప్రయోజనం పొందుతారని తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు నియోజకవర్గ స్థాయిలో చేపడుతున్న సేవా కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. లయన్స్ క్లబ్




సభ్యులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సమాజ సేవలో పాల్గొనడం అభినందనీయమని ఆయన అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు చేపడుతున్న సేవా కార్యక్రమాలు ఇతర స్వచ్ఛంద సంస్థలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. సేవాభావంతో పనిచేస్తున్న ప్రతి క్లబ్ సభ్యుడికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమంలో 400 మందికి అన్నప్రసాదం అందజేసినట్లు లయన్స్ క్లబ్ పిఆర్ఓ పాషా తెలిపారు.

కార్యక్రమం సందర్భంగా మానవతా విలువలు, సేవా భావన ప్రతిబింబించాయని స్థానికులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ జి. చెన్నకేశవరెడ్డి, క్లబ్ అధ్యక్షులు కే. గోవర్ధన్ రెడ్డి, కార్యదర్శి గంప శ్రీను, సింగల్ చైర్మన్ గంప వెంకటేష్, లయన్స్ క్లబ్ సభ్యులు చేగురి వెంకటేష్, జహంగర్ అలీ, బిచ్య నాయక్, డీఎంఎల్ శంకర్, గూడూరు శ్రీనివాస్ రెడ్డి, రాజేందర్, లయన్స్ క్లబ్ పిఆర్ఓ పాషా తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.
సేవే లక్ష్యంగా, మానవత్వమే మార్గంగా లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు సాగిస్తున్న ఈ కార్యక్రమాలు రానున్న రోజుల్లో మరింత విస్తృతంగా కొనసాగాలని ప్రజలు ఆకాంక్షించారు.

## సీకేఎం డిగ్రీ కళాశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**వరంగల్ జనవరి26 (నినాదం):** దేశాయిపేట లోని సీకేఎం డిగ్రీ కళాశాలలో 77 వ భారత గణతంత్ర దినోత్సవం వేడుకలను పురస్కరించుకుని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.ధర్మారెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. ధర్మారెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన చారిత్రక నేపథ్యాన్ని గురించి వివరించారు. రాజ్యాంగంలో పౌరులకు హక్కులతో పాటు విధులను పొందుపరిచిన విషయాన్ని గుర్తు చేశారు. రాజ్యాంగం స్ఫూర్తి తోనే భారత దేశం ఎన్నో విజయాలను సొంతం చేసుకోవడం జరిగిందని తెలిపారు. దేశాభివృద్ధిలో విద్యాసంస్థలు పోషించిన పాత్ర ఎంతో గణనీయమైనదని తెలిపారు. వరంగల్ లో ఆరు దశాబ్దాల క్రితం ప్రారంభమైన సీకేఎం కళాశాల వివిధ రంగాలకు అవసరమైన నిపుణులను సమాజానికి అందించిన ఘన చరిత్ర ఉందని గుర్తు చేశారు. ఈ నేపథ్యం లోనే రెండేళ్ళ క్రితం సీకేఎం కళాశాల ప్రభుత్వ కళాశాలగా రూపొందిందని ఇంకా ఈ ప్రక్రియలో కొన్ని సమస్యలు ఉన్నాయని ప్రజా ప్రభుత్వం వీటిని పరిష్కరించేందుకు కృషి చేస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు వచ్చి చదువుతో పాటు నైపుణ్యాలను వృద్ధి చేసుకోవాలని సూచించారు. అనంతరం దేశంలోని వివిధ ప్రాంతాలలో జరిగిన ఎన్ సీసీ క్యాంపు లలో శిక్షణ పొందిన క్యాడెట్లకు , సాంస్కృతిక పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లను అందజేశారు. అనంతరం విద్యార్థులకు




మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే. ఎల్. వి. వరప్రసాదరావు, అకడమిక్ కో ఆర్డినేటర్ డాక్టర్.బి. విజయపాల్ రెడ్డి, ఎన్ సీ సీ అధికారి డాక్టర్ పి. సతీష్ కుమార్ , గ్రంథ పాలకులు ఎస్ .అనిల్ కుమార్, సూపరింటెండెంట్ జి.శ్రీనివాస్ , సీనియర్ అసిస్టెంట్ జ్ఞానేశ్వర్ , పాషా, అధ్యాపకులు డాక్టర్ ఎస్. కె. ఆయేషా, డాక్టర్ వసుధ, డాక్టర్ హరిబాబు, డాక్టర్ స్రవంతి, డాక్టర్ జయంతి తదితరులు పాల్గొన్నారు.

## పలు ప్రాంతాలలో జాతీయ జెండాలు ఎగురవేసిన కీలుకాని లక్ష్మణ్





**కుత్బుల్లాపూర్, జనవరి 26 (నినాదం):** సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో 77వ రిపబ్లిక్ డే సందర్భంగా హమాలి, ఆటో, భవన నిర్మాణ, సెంట్రింగ్, కార్మిక సంఘాల అడ్డాల ఏర్పాటు చేసిన జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమానికి సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఈ దేవదానం మండల నాయకులు పసుల అంజయ్య. కే శీను. మధు. బాబురావు. జహీర్. కరుణాకర్ తిమ్మప్ప ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవం

**మహేశ్వరం, జనవరి 26(నినాదం):** భారత 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మహేశ్వరం నియోజకవర్గం, శంషాబాద్ జోన్, నాదర్‌గుల్ డివిజన్--57, బడంగ్పేట్ సర్కిల్--16 పరిధిలో ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో, అలాగే గుర్రంగూడ, తిరుమల నగర్ కాలనీల్లో జాతీయ జెండాను అత్యంత వైభవంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలకు బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రామిడి రామిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, డివిజన్ వ్యాప్తంగా వివిధ కాలనీల్లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి వందనం సమర్పించారు. ఈ సందర్భంగా రామిడి రామిరెడ్డి మాట్లాడుతూ, నాదర్‌గుల్ డివిజన్ పరిధిలోని కాలనీల సంక్షేమం, అభివృద్ధి పూర్తిగా కుంటుపడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. "ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది. ప్రారంభించిన పనులు టూ మినిట్స్ ఇప్పటికీ పూర్తి కాకపోవడం సిగ్గుచేటు" అని తీవ్రస్థాయిలో విమర్శించారు. కార్పొరేటర్ పదవీ విరమణ చేసి నేటికి సంవత్సరం పూర్తవుతున్నప్పటికీ పాలన పూర్తిగా అధికారుల చేతిలోకి వెళ్లిపోయిందని, అయినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. కాలనీల్లో మౌలిక వసతులు, అభివృద్ధి పనులు



వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం కొనసాగితే బీఆర్ఎస్ పార్టీ తరఫున ప్రజలతో కలిసి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కులను కాపాడుకుంటూ, ప్రజల కోసం పోరాడటం తమ బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో నాదర్‌గుల్ డివిజన్ పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కాలనీల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, కాలనీ కమిటీ ప్రతినిధులు, స్థానిక నివాసితులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. దేశభక్తి నినాదాలతో పరిసరాలు మార్మోగాయి.



**ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవం నార్సింగి మున్సిపాలిటీలోని ముప్పాస్ అలంకరిత గేటెడ్ కమ్యూనిటీలో జాతీయ జెండా ఆవిష్కరించిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎంపీ చేవెళ్ల పార్లమెంట్**

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**మహేశ్వరం, జనవరి 26(నినాదం):** మైసిగండి గ్రామ పంచాయతీ పరిధిలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రేమ జవహర్ లాల్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, రాజ్యాంగ నిర్మాతలకు నివాళులు అర్పించారు. పాఠశాల విద్యార్థులు, గ్రామస్తుల నినాదాలతో పరిసరాలు దేశభక్తితో మార్మోగాయి. జాతీయ




పథకం ఆవిష్కరణ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్తంగా అమలు చేస్తున్న జాతీయ పథకాన్ని సర్పంచ్ అధికారికంగా ప్రారంభించారు. ఈ పథకం ద్వారా గ్రామ అభివృద్ధి, పేదల సంక్షేమం, మహిళా సాధికారత, యువతకు ఉపాధి అవకాశాలు మరింత బలోపేతం అవుతాయని సర్పంచ్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ "రాజ్యాంగమే మన దేశానికి దిక్సూచి. సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం అనే విలువలను గ్రామస్థాయిలో అమలు చేయడమే మా లక్ష్యం. ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హుడికి అందేలా కృషి చేస్తాం" అని అన్నారు. పాఠశాల విద్యార్థులు దేశభక్తి గీతాలు, నృత్యాలు, ప్రసంగాలతో అందరినీ ఆకట్టుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేస్తూ చేసిన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పంచాయతీ సభ్యులు మాట్లాడుతూ గ్రామంలో మౌలిక వసతుల కల్పన, పారిశుధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారం, రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, వివిధ సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు, యువత భారీ సంఖ్యలో పాల్గొన్నారు. చివరగా మిఠాయిల పంపిణీతో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఉత్సాహంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో స్థానికులు నాయకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు



**77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి భారతీయ జనతా పార్టీ నాయకులతో కలిసి డివిజన్ పరిధిలోనీ వివిధ కాలనీలలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.**



**77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో గండిపేట మండలకార్యాలయంలో జెండా ఆవిష్కరించిన తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి.**

## నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ జాతీయ జెండా ఎగురవేసిన శ్రీనివాస్ రెడ్డి





**కుత్బుల్లాపూర్, జనవరి 26 (నినాదం):** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి నిజాంపేట్ హనుమాన్ టెంపుల్ బస్ స్టాప్ వద్ద, అంబేద్కర్ స్టాచ్యూ, కొలన్ తులసి రెడ్డి పార్క్ (కేటీఆర్ పార్క్), ఫేస్ వన్ అంబేద్కర్ స్టాచు, ఫేస్ వన్ పోచమ్మ టెంపుల్, ఫేస్ వన్ 21వ బ్లాక్, ఫేస్ టు, మధురానగర్ ఆటో స్టాండ్,ఇందిరన్న కాలనీ దుర్గమ్మ టెంపుల్, రాజీవ్ గృహకల్ప మదర్ తెరిసా స్టాచ్యూ, రాజీవ్ గృహకల్ప గాంధీజీ స్టాచ్యూ, 191 వాటర్ ట్యాంక్ వద్ద ఏర్పాటుచేసిన జాతీయ త్రివర్ణ పతాకాలను ఎగురవేసి జాతీయ గీతాలా పనిచేశారు. మనకు ఈ స్వేచ్ఛను అందజేసిన ఎంతోమంది వీరులను గుర్తుచేసుకొని నివాళులు అర్పించి దేశభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ గ్రామ పెద్దలు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, ప్రజలందరూ పాల్గొని తమ దేశభక్తిని చాటడం జరిగింది.

## చిత్తారమ్మ దేవి జాతర వేడుకల్లో భాగంగా దివ్యవాణి



**కుత్బుల్లాపూర్, జనవరి 26 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్లో దశాబ్దాల క్రితం వేడుకలు జనవరి 25 ఆదివారం ప్రధాన ఘట్టమైన బోనాలు వేడుకలు ఆలయ కమిటీ సభ్యులు వైభవోపేతంగా నిర్వహించారు. చిత్తరమ్మ దేవి జాతర బ్రహ్మోత్సవాల వేడుకల్లో భాగంగా సోమవారం రంగం దివ్యవాణి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యవాణి వేషధారణలో రాజేష్ మాట్లాడుతూ చిత్తారమ్మ దేవి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో జీవిస్తారని, శాంతి నెలకొంటుందని వర్షాలు పుష్కలంగా కురుస్తాయని వివరించారు.

మంగళవారం, తెలంగాణ
27 జనవరి 2026
# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవం



**మహేశ్వరం, జనవరి 26 (నినాదం):** భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన చారిత్రక ఘట్టాన్ని స్మరించుకుంటూ దేశవ్యాప్తంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయని యేసయ్య ప్రేమ మందిరము ఫలక్ నుమా మినిస్ట్రీస్ పాస్టర్ బండపల్లి సొల్మాన్ రాజ్ అన్నారు. సోమవారం రాజధాని ఢిల్లీ నుంచి పల్లె పల్లె వరకు జాతీయ పండుగ వాతావరణం నెలకొంది. ప్రజల్లో దేశభక్తి ఉప్పొంగగా, త్రివర్ణ పతాకాలు ఎగిరెగసాయి. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలు, రాజకీయ పార్టీ కార్యాలయాల్లో గణతంత్ర వేడుకలు ఉత్సాహంగా సాగాయి. ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 77వ గణతంత్ర దినోత్సవం జాతీయ జెండావిష్కరణ



**మహేశ్వరం, జనవరి 26 ( నినాదం):** రవీందర్ నాయక్ నగర్ కాలనీలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా బంజారా వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి ఫలకనుమా ఎస్సై రాజేశ్వరరెడ్డి హాజరయ్యారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం సమావేశంలో రవీంద్రనాయక్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ కృష్ణ నాయక్ మరియు ఫలకనుమా ఎస్ఐ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.... గణతంత్ర దినోత్సవం అనేది భారతదేశంలో , ఇది రిపబ్లిక్ ఆఫ్ ఇండియా యొక్క రాజ్యాంగాన్ని అమలు చేయడం మరియు 26 జనవరి 1950 నుండి అమలులోకి వచ్చిన రిపబ్లిక్?గా దేశం యొక్క పరివర్తన జ్ఞాపకార్థం. భారత రాజ్యాంగ ఉపోద్ఘాతం యొక్క అసలు వచనం. భారత రాజ్యాంగం 26 జనవరి 1950 నుండి అమలులోకి వచ్చింది. అదేవిధంగా భారతదేశం స్వతంత్రం కోసం పోరాడిన అనేకమంది పోరాట యోధులు వారి త్యాగాలతో కూడిన భారతదేశ స్వతంత్రం అలాంటి దేశంలో యువత స్ఫూర్తితో జీతాలు ఉపాధి విద్యా వైపు మొగ్గు చూపాలి యువత చెడుదారు వైపు వెళ్లకుండా ఆదర్శమైన యువకులు ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రవీందర్ నాయక్ నగర్ కాలనీ నాయకులు రామ్, సింగ్ రాంకుమార్, నాయక్, లచ్చిరాం నాయక్, రెడ్యా,సంతోష్, మోతిలాల్, రాకేష్ చందర్, రాజేష్, భరత్, శ్రీను, మహేష్, ఆంజనేయులు, హరీష్ రాజా, చిన్నా తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**వెల్గటూర్,జనవరి 26(నినాదం):** వెల్గటూర్ మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను మువ్వన్నెల జెండాను ఆవిష్కరించి సంబరాలు జరుపుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు,పాఠశాలలో జాతీయ జెండానుమోడల్ పాఠశాలలో గణతం ఘనంగా ఆవిష్కరించారు.పలు పాఠశాలలో గణ తంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆహ్వానితులను బాగా ఆకర్షించాయి.రెవెన్యూ కార్యాలయంలో తాసిల్దార్ శేఖర్, మండల పరిషత్ లో ఎంపీడీవో వెంకట్ ప్రసాద్,పోలీస్ స్టేషన్ లో ఎస్సై ఉదయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గుండాటి గోపిక,తెరాస పార్టీ అధ్యక్షుడు రామ్ చందర్ గౌడ్,భాజపా పార్టీ ఆధ్వర్యంలో రాజేందర్,అంబేద్కర్ కూడలిలో రేగుంట నర్సయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు.గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

## విజేతలకు బహుమతులు ప్రధానం



**బుగ్గారం, జనవరి 26(నినాదం):** గణతంత్ర దినోత్సవ సందర్భంగా నిర్వహించిన సీఎం క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు సోమవారం నాడు బహుమతులు ప్రధానం చేసిన బుగ్గారం పాలకవర్గం. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సీఎం క్రికెట్ కప్పు టోర్నమెంట్ బుగ్గారం పాలకవర్గం గత కొన్ని రోజులుగా నిర్వహించింది. ఈ టోర్నమెంట్ లో మొదటి బహుమతి శ్రీధర్ టీం రెండో బహుమతి ప్రదీప్ టీం విజేతగా గెలిచారు.వీరికి బహుమతులు గణతంత్ర దినోత్సవం నాడు నగదు రూపంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పథకంలో గాంధీ పేరు కొనసాగించాలి

**పిఏసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి**



**చేవెళ్ల జనవరి 26(నినాదం):** మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును యథాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ చేవెళ్ల మండలం మూడిమ్యాల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు. గాంధీ విగ్రహం వద్ద మాజీ పీఏసీఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ... గాంధీ పేరును తొలగించే ప్రయత్నం దురుద్దేశపూరితమని, నిర్ణయం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాలకు సిద్ధమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గౌడిచర్ల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, గోనె జంగారెడ్డి, గోనె శ్రీనివాస్ రెడ్డి సహా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జమ్మికుంట, జనవరి 26 (నినాదం) :** వాసవి క్లబ్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. వాసవి క్లబ్ అధ్యక్షుడు గుడివాడ వెంకట సతీష్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగాన్ని అమల్లోకి తీసుకొచ్చిన ఈ శుభదినాన జాతీయ జెండాను ఆవిష్కరించుకొని స్వాతంత్రం కోసం పోరాటం చేసిన వీరులను అమరులను స్మరించుకొని వారి ఆశయాలను కొనసాగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి రేణిగుంట రాజు కోశాధికారి అయితు శ్రీనివాస్ తోపాటు వాసవి క్లబ్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**వాసవి వీకేఎస్‌పి ఆధ్వర్యంలో జెండా పండుగ..**

వాసవి క్లబ్ లో భాగమైన వి కే ఎస్ పి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. వాసవి కుటుంబ సంరక్ష పథకం అధ్యక్షులు గుండా రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో జెండా పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని 1950వ సంవత్సరం జనవరి 26న అమల్లోకి వచ్చిందని ఆ శుభ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించుకొని ఈ పండుగను నిర్వహించుకుంటున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి చందా సంతోష్ కోశాధికారి చిదురాల పూర్ణచందర్ జోన్ చైర్పర్సన్ అయిత రమేష్ వైస్ గవర్నర్ తంగాలపల్లి రాజ భాస్కర్ ఆఫీసర్లు అయిత సుధాకర్ రావికంటి నీలకంఠం సుద్దాల శ్రీనివాస్ తో పాటు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు..

**వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో...**

వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు అయిత శ్రీలత జెండా ఆవిష్కరణ చేసి జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ, రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుతూ భారత రాజ్యాంగాన్ని గౌరవించాలని సూచించారు. ఎందరో అమరవీరుల త్యాగాల వల్ల దేశానికి స్వాతంత్రం వచ్చిందని వచ్చిన స్వాతంత్రాన్ని గౌరవిస్తూ ప్రతి ఒక్కరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహాత్మా గాంధీ చూపిన దారులలో నడవాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం వాసవి వనిత క్లబ్ కుటుంబ సభ్యులకు మిఠాయిలు పంచిపెట్టి దేశభక్తి గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ ప్రధాన కార్యదర్శి చుక్కారపు జ్యోతి కోశాధికారి మద్ది సురేఖ చార్టెడ్ ప్రెసిడెంట్ గర్రెపల్లి అరుణాదేవి జోన్ చైర్పర్సన్ స్వామి శెట్టి అఖిలాండం వాసవి వనిత క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



**ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో..**

జమ్మికుంట పట్టణ, మండల ఆర్యవైశ్య యువజన సంఘాల ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు శ్యామ్ కిషోర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కేఆర్వి నరసయ్య ముఖ్య అతిథిగా పాల్గొనగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ విలువలు సమానత్వం సౌభ్రాతృత్వం దేశ అభివృద్ధిలో ప్రతి పౌరుడు బాధ్యత గురించి తెలిపారు. కొట్లాడి తెచ్చుకున్న స్వాతంత్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. దేశ ఐక్యత కోసం సమగ్ర అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**• జెండా ఆవిష్కరణ చేసిన అధికారులు...**



**జమ్మికుంట, జనవరి 26 (నినాదం):** జమ్మికుంట పట్టణంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అధికారులు ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో వెంకట్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరణ చేసి జాతీయ గీతాలాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగాన్ని ప్రతి పౌరుడు గౌరవించాలని పోరాడి తెచ్చుకున్న స్వాతంత్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్ రెవెన్యూ ఇన్స్పెక్టర్లు శంకర్ సత్యనారాయణ సర్వేయర్ మనోజ్ రావు తోపాటు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో..**

జమ్మికుంట పట్టణ పోలీస్ స్టేషన్ లో సిఐ రామకృష్ణ గౌడ్ జాతీయ జెండా ఆవిష్కరణ చేసి జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన సందర్భంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జనవరి 26న చేసుకోవడం జరుగుతుందని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని గౌరవిస్తూ ప్రజాస్వామ్యంలో ప్రశాంతంగా జీవించాలని రాజ్యాంగాన్ని కాపాడాల్సిన హక్కు ప్రతి పౌరుడు పై ఉందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై లు నాగరాజు సతీష్ తోపాటు ఏఎస్ఐ సంపత్ సిబ్బంది పాల్గొన్నారు.

**ఎంపీడీవో కార్యాలయంలో..**

జమ్మికుంట మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పద్మావతి జాతీయ జెండా ఆవిష్కరణ చేసి జాతీయ గీతాలపన చేశారు. అనంతరం ఆమె సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంతోమంది అమరుల ప్రాణ త్యాగాలతో స్వతంత్రం వచ్చిందని వచ్చిన స్వాతంత్రాన్ని కాపాడుకోవడంలో ప్రతి పౌరుడు బాధ్యత గా వ్యవహరించాలని కోరారు. రాజ్యాంగాన్ని రచించిన అపర మేధావి భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కు ఘన నివాళు లు అర్పిస్తూ వారిని స్మరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**మున్సిపల్ కార్యాలయంలో...**

జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ జాతీయ జెండా ఆవిష్కరణ చేసి జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, 1950 సంవత్సరం జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని వచ్చిన రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను గౌరవిస్తూ మనం జీవించాలని తెలిపారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను మనం సద్వినియోగం చేసుకుంటూ అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత దేశ గౌరవాన్ని కాపాడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రాజారెడ్డి డిపిఓ శ్రీధర్ కార్యాలయ సిబ్బంది వాణి శ్రీలత సానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్ పాషా భాస్కర్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

**వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో**

ఉత్తర తెలంగాణలోని అతిపెద్ద వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఏ రాజా వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి తోపాటు కార్యాలయ సిబ్బంది మార్కెట్ డైరెక్టర్లు హమాలీలు అర్థి దారులు ఖరీదు దారులు తదితరులు పాల్గొన్నారు.

## మాధవ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు

**• జెండా ఎగురవేసిన గోపాల్ ముదిరాజ్**

**మహేశ్వరం, జనవరి 26 (నినాదం):** 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా మాధవ నగర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించాము ఈ సందర్భంగా గోపాల్ ముదిరాజ్ మాట్లాడుతూ ముందుగా కాలనీ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను కాలనీ అభివృద్ధి కొరకు మరియు ప్రతి విషయంలో సహకరిస్తున్న కాలనీ పెద్దలు, ఈ సహకారం ఎప్పటికీ ఉండి అభివృద్ధి పదంలో నడుచుకుందామని కొనియాడారు, " స్వాతంత్ర్యం 1947 ఆగస్టున సిద్ధించినది" , కానీ 1950వ సంవత్సరం వివిధ దేశాలను అనుసరించి "రెండు సంవత్సరాల 11 నెల 18 రోజులు "రాజ్యాంగాన్ని రచించి గణతంత్రంగా పరిపాలన కొనసాగించే కార్యక్రమమే ఈ గణతంత్ర దినోత్సవం అని వెల్లడించారు, అదేవిధంగా "ఎస్.కె ఫౌండేషన్" ఆధ్వర్యంలో శ్రీమతి మద్ది,సురేఖ కరుణాకర్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు అని తెలియజేశారు,మద్ది కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా "ఎస్.కె ఫౌండేషన్ "ఆధ్వర్యంలో ప్రపంచీకరణ నేపథ్యంలో మన సంస్కృతి అంతరించిపోతున్న తరుణంలో ముగ్గుల పోటీలు తెలంగాణ సంస్కృతిని ఉట్టి పడేలా మన కాలనీలో నెలకొల్పడం,జరిగింది ఈ కార్యక్రమంలోహాజరైన, వారికి బహుమానాలు,ప్రధానోత్సవం, జరిపించాము. ఈ కార్యక్రమంలో మాధవ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ప్రణీత్, ట్రెజరర్ రమా, విజయసేనారెడ్డి ,లక్ష్మణ్ యాదవ్, రాజేష్ యాదవ్ ,నాగేశ్వరరావు, గుప్తా, శ్రీకాంత్ గుప్తా, ఆధ్వర్యంలో మాజీ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, మునుకుంట్ల వెంకటరెడ్డి, గోగిరెడ్డి అంజిరెడ్డి ,కసిరెడ్డి శేఖర్ రెడ్డి, మోహన్ రెడ్డి, కొండల్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, విక్రం, రాజు, గోవర్ధన్ రెడ్డి, గోగు శేఖర్ రెడ్డి, ముత్యాలు ,ఈశ్వర్, నారాయణరెడ్డి, రాజారెడ్డి, బాల్ రెడ్డి బొడ్ల మల్లికార్జున్ గుప్తా కృష్ణమూర్తి ,పాండయ్య ,చంద్రమౌళి, పాలెం రమేష్ గౌడ్ మూర్తి యాదవ్, సంయుక్త కార్యదర్శి ముత్యాల పుష్పమ్మ, మైనంపాటి వీణరెడ్డి ,అమల ,ప్రీతి, కల్పన, విజయలక్ష్మి, మరియు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని జయప్రదం చేశారు సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళా సోదరిమణులకు ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి ఎస్.కె ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి మద్ది సురేఖ కర్ణాకర్ రెడ్డి చేతుల మీదగా బహుమానాలు అందజేయడం జరిగింది.



## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**పాలేరు జనవరి 26( నినాదం):** నేలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలం లోని పంచాయతీ కార్యాలయాలలో సర్పంచ్ లు జాతీయ జెండాలను ఎగురవేశారు.ఎంపీడీఓ యర్రయ్య, తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు ఆయా కార్యాలయాలలో జెండాలను ఎగురవేశారు. పలు ప్రవేట్, ప్రభుత్వ విద్యాసంస్థలలో గణతంత్ర దినోత్సవ వేడకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. చిన్నారులు జాతీయ నాయకుల వేషదారణ లో విశేషంగా ఆకట్టుకున్నారు. క్రీడల లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమాలలో ఆయా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ఐఎంఏ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**• జెండా ఆవిష్కరించిన డాక్టర్ తిరుపతి..**



**జమ్మికుంట, జనవరి 26 (నినాదం) :** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) ఆధ్వర్యంలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మారుతి నగర్ లో గల ఐఎంఏ కమ్యూనిటీ హాల్ వద్ద అధ్యక్షుడు డాక్టర్ కనవేన తిరుపతి జెండా ఆవిష్కరణ చేసి వందేమాతరం జనగణమన పాడారు. అనంతరం డాక్టర్ తిరుపతి మాట్లాడుతూ, 1950వ సంవత్సరం జనవరి 26 న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని ఆ రోజునే గణతంత్ర దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారతదేశం అని భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని గౌరవిస్తూ భారతదేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసిన అమరవీరులకు రాజ్యాంగ నేతలకు ఈ సందర్భంగా జోహార్లు అర్పించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. మన రాజ్యాంగంలో పొందుపరిచిన సూత్రాలను అనుసరిస్తూ ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత మనపై ఉందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం ఐఎంఏ వైద్య బృందానికి గణతంత్ర దినోత్సవ వేడుకల శుభాకాంక్షలు తెలుపుతూ మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైద్యులు డాక్టర్ ముక్క రాజేశ్వరయ్య ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ చిట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి డాక్టర్ సుధాకర్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి డాక్టర్ శ్రీనివాస్ డాక్టర్ రాము డాక్టర్ సురేష్ డాక్టర్ కిషోర్ డాక్టర్ శ్రీనివాస్ డాక్టర్ రాణి వాణి స్వర్ణలత ఆమని మౌనిక సింధు తో పాటు పలువురు వైద్యులు పాల్గొన్నారు.

## అగ్రికల్చర్ ప్రైవేట్ ఉద్యోగులకు రూ.10 లక్షల బీమా

**ఇన్సూరెన్స్ బాండ్ పత్రాలు అందజేత**

**ఫర్టిలైజర్ షాప్స్ అసోసియేషన్, ఏవోకు యూనియన్ అధ్యక్షుడు కృతజ్ఞతలు**



**జమ్మికుంట, జనవరి 26 (నినాదం):** జమ్మికుంట ఫర్టిలైజర్ షాప్స్ అసోసియేషన్, మండల వ్యవసాయ అధికారి సౌజన్యంతో జమ్మికుంట అగ్రికల్చర్ ప్రైవేట్ ఎంప్లాయిస్ యూనియన్ బృహత్తర కార్యక్రమం చేపట్టింది. సోమవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా పట్టణంలో అగ్రికల్చర్ ప్రైవేట్ ఎంప్లాయిస్ యూనియన్ జమ్మికుంట మండల అధ్యక్షుడు అంబాల రజనీకాంత్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం యూనియన్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్క ఎంప్లాయ్ కి రూ.10 లక్షల చొప్పున 80 మంది సభ్యులకు ఇన్సూరెన్స్ చేయించారు. ఇందుకు సంబంధించి ఇన్సూరెన్స్ బాండ్ పత్రాలను ఉద్యోగులకు అందజేశారు. ఈ సందర్భంగా అంబాల రజనీకాంత్ మాట్లాడుతూ.. తమకోసం, తమ కుటుంబాల భద్రత కోసం ఆలోచించిన అసోసియేషన్ వారికి, ఏవో గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం స్పందన బ్లడ్ సెంటర్ లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఆపదలో ఉన్నవారికి రక్తం అందించి ప్రాణాలు నిలబట్టే పవిత్ర కర్తవ్యానికి కట్టుబడి 15 మందితో బ్లడ్ డొనేషన్ క్యాంప్ చేపట్టారు. కార్యక్రమంలో రాజు, పిట్టల మధు, చిలక శివ, రాజేష్, నవీన్ గౌడ్, సీ హెచ్ ఉపేందర్, పెద్ది సంతోష్, అంబీర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మంగళవారం, తెలంగాణ
27 జనవరి 2026
# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## ఢిల్లీ భారత్ పర్వ్‌లో తెలంగాణ కుర్రాడు

### తెలంగాణ జానపద నృత్యాల వైభవం ప్రదర్శించనున్న తాడెం భరత్ కుమార్



**కల్వకుర్తి, జనవరి 26(నినాదం) :** భారత గణతంత్ర దినోత్సవ వేడుకలం టేనే మనసులు మురిసి,మనుషులు ఒక్కటైపోయి మన జాతీయ జెండా పండుగలో భాగస్వామ్యం అయ్యిలీనమై పోతాం.. అలాంటిది ఏకంగా ఢిల్లీలో పాల్గొనే అవకాశం వస్తే ఎవరికైనా ఇంతకంటే అదృష్టం ఏముందని అనుకుంటారు. అచ్చం అలాంటి అరుదైన అవకాశం మన తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఉమ్మడి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం జిల్లెల గ్రామానికి చెందిన యువకుడికి ఏకంగా జానపద నృత్యాల వైభవం ప్రదర్శించే అవకాశం జిల్లెల గ్రామ తాడెం భరత్ కుమార్ ముదిరాజ్‌కు అవకాశం దక్కింది. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఢిల్లీలోని చారిత్రాత్మక ఎర్రకోట వేదికగా జనవరి 26 నుండి 31 వరకు నిర్వహించే భారత్ పర్వ్-2026 లో పాల్గొనేందుకు తెలంగాణ రాష్ట్రం నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన తాడెం భరత్ కుమార్ ఎంపికయ్యారు.దేశవ్యాప్తంగా ఉన్న విభిన్న సంస్కృతులు,కళలు,వారసత్వాన్ని చాటిచెప్పే ఈ భారీ ప్రదర్శనలో మన తెలంగాణ రాష్ట్రం తరపు నుంచి తెలంగాణ జానపద నృత్యాలను ప్రదర్శించనున్నారని.మీడియా ద్వారా ఆనందాన్ని పంచుకున్నారు.ఇందులో ముఖ్యంగా ఎర్రకోట మైదానం న్యూఢిల్లీలో గణతంత్ర దినోత్సవ వేడుకల సంబరాలు(భారత్ పర్వ్)సందర్భంగా తెలంగాణ సంప్రదాయ జానపద నృత్యాలుప్రాతినిధ్యం వహిస్తున్నట్లు తెలిపారు. ఉద్దేశ్యం తెలంగాణ రాష్ట్ర సంస్కృతి మరియు విశిష్టతను జాతీయ వేదికపై చాటి చెప్పడమన్నారు.ఈ సందర్భంగా భరత్ కుమార్ మాట్లాడుతూ భరత్ కుమార్ దేశ రాజధానిలోఎర్రకోట సాక్షిగా జనవరి 26 నుండి 31 వరకు జరిగే భారత్ పర్వ్ వంటి గొప్ప వేదికపై తెలంగాణ ప్రతిభను ప్రదర్శించే అవకాశం రావడం ఆనందదాయకమన్నారు.మన రాష్ట్ర విశిష్టతను ప్రపంచానికి చాటి చెప్పడానికి ఇది ఒక అద్భుతమైన అవకాశం అని తన సంతోషాన్ని వ్యక్తం చేశారు.తెలంగాణ మట్టి వాసనను,ఇక్కడి కళా వైభవాన్ని, ఢిల్లీ వీధుల్లో ప్రతిబింబించేలా తాడెం భరత్ కుమార్ చేస్తున్న ఈ కృషిని ఎస్సీ ఎస్టీ మైనార్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్, జిల్లెల సర్పంచ్,పలువురు ప్రముఖులు, స్థానికులు అభినందిస్తున్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు

### సిపిఐ మేడ్చల్ ఇన్చార్జి తోటపల్లి శంకర్



**జవహర్ నగర్, జనవరి 26 (నినాదం):** రాజ్యాంగ ప్రజాస్వామ్య విలువలు పరిరక్షణకు దేశ పౌరులు కృషి చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మేడ్చల్ నియోజకవర్గం ఇన్చార్జి తోటపల్లి శంకర్ పిలుపునిచ్చారు. 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా సిపిఐ కాప్రా మండల సమితి ఆధ్వర్యంలో కాప్రా మండల సిపిఐ కార్యదర్శి దర్శనం యాదగిరి అధ్యక్షతన రావి నారాయణరెడ్డి నగర్ (సిపిఐ కాలనీ) సిపిఐ ఆఫీసు ముందు జెండా ఎగరవేశారు .ఈ సందర్భంగా సిపిఐ మేడ్చల్ నియోజకవర్గం ఇన్చార్జ్ మాట్లాడుతూ 26 జనవరి 1950న అమల్లోకి వచ్చిన భారత రాజ్యాంగం స్వేచ్ఛ సమానత్వం లౌకికత వంటి విలువలను దేశానికి అందించిందన్నారు. కాని నేడు ఈ రాజ్యాంగ హక్కులపై తీవ్రమైన దాడులు జరుగుతున్నాయి అన్నారు. కార్మిక రైతు దళిత ఆదివాసి మహిళా వర్గాల హక్కుల కాలరాస్తూ కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా విధానాలు అమలు అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజాస్వామ్యాన్నికాపాడవలసినపాలకులు ప్రజారంగ సంస్థలను ప్రైవేటీకరణ పేరుతో కార్పోరేట్ వర్గాలకు అప్పగిస్తూ పేద ప్రజల జీవితాలను మరింత దుర్భరంగా మారుస్తున్న అన్నారు.నిరుద్యోగం ధరల పెరుగుదల రైతు సంక్షోభం దేశాన్ని కుదిపేస్తున్న అన్నారు .ఈ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ విలువలను రక్షించేందుకు ప్రజాస్వామ్య హక్కుల కోసం శ్రమజీవుల ఐక్యతను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని కమ్యూనిస్టు పార్టీ పిలుపునిస్తుందన్నారు.ప్రజలే నిజమైన పాలకులు అన్న సత్యాన్ని తిరిగి నిలబెట్టుకునేందుకు సమిష్టి పోరాటాలు ఆవశ్యకత ఎంతైనా ఉందని తోటపల్లి శంకర్ అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నిమ్మల నరసింహులు, గిరిజన సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి వి. స్వరూప నాయక్, ఎ ఐ టి యు సి మండల అధ్యక్షులు ఏ. ఎల్లయ్య, మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు కోదాసు జయమ్మ. బి కె యం యు మండల అధ్యక్షులు కోదాసు గంగారం, సిపిఐ కీసర మండల సహాయ కార్యదర్శి వి. రవి నాయక్, యూత్ నాయకులు తోటపల్లి సాయికిరణ్, మహిళా నాయకురాలు డి .మల్లిక, బస్తీ వాసులు వివిల్ ప్రసాద్ గిరి తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ విలువలు విద్యార్థులు పాటించాలి

**సిద్దిపేట జనవరి 26 (నినాదం):** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ బాలికల ప్రాథమిక పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు రాజశ్రీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దేశ స్వాతంత్ర్య ప్రాము ఖ్యత, రాజ్యాంగ విలువలు, విద్యార్థులు పాటించాల్సిన క్రమశిక్షణ గురించి ప్రసంగించారు. ఈ గణతంత్ర వేడుకలకు 43వ వార్డు కౌన్సిలర్ పూర్ణిమ ఎల్లం ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులను ఉద్దేశించి ప్రోత్సాహకరమైన మాటలు పలికారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం సభ్యులు నసీమ్ రిజ్వానా, అర్షియా జహాన్, శ్రీకాంత్, నరేష్, అన్వేషిత, హుమేరా మరియు విద్యార్థులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. అనంతరం విద్యార్థినులు ప్రదర్శించిన దేశభక్తి నృత్యాలు, దేశగీతాలు, అర్థవం తమైన ప్రసంగాలు అందరినీ ఆకట్టుకున్నాయి. చివరగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజశ్రీ మాట్లాడుతూ విద్యార్థినులు చదువుతో పాటు దేశభక్తి, నైతిక విలువలు, క్రమశిక్షణను అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసేందుకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## అక్రిడేషన్ కార్డు లేకుండా
## వాహనాలపై ప్రెస్ స్టిక్కర్లు ముద్రించ రాదు

### జిల్లా పౌరసంబంధాల శాఖ అధికారి విష్ణువర్ధన్



**నిర్మల్ ప్రతినిధి, జనవరి 26.(నినాదం):** సమాచార పౌరసంబంధాల శాఖ నుంచి అధికారికంగా అక్రిడిటేషన్ కార్డులు పొందిన జర్నలిస్టులు మాత్రమే తమ వాహనాలపై 'ప్రెస్' (ప్ర=జూరూ) అని రాసుకోవాలని లేదా స్టిక్కర్లు వినియోగించాలని జిల్లా పౌరసంబం ధాల అధికారి విష్ణువర్ధన్ స్పష్టం చేశారు. అక్రిడిటేషన్ లేని వ్యక్తులు లేదా ఇతర సంస్థలకు చెందిన వారు వాహనాలపై ఇష్టారీతిన 'ప్రెస్' అని రాసుకోవడం మోటారు వాహన చట్టానికి విరుద్ధమని తెలిపారు.ఈ మేరకు రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్ ప్రియాంక ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన వెల్లడించారు. నిబంధనలు ఉల్లంఘిస్తూ అనధి కారికంగా 'ప్రెస్' స్టిక్కర్లు వినియోగిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో విధి నిర్వహణలో ఉన్న సమయంలో సంబంధిత జర్నలిస్టులు ప్రభుత్వం జారీ చేసిన అక్రిడిటేషన్ కార్డును తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని సూచించారు. వాహనాలపై అనధికారికంగా 'ప్రెస్' స్టిక్కర్లు అతికించుకుని తిరుగుతున్న వారిని గుర్తించేందుకు తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ విషయంలో ప్రజలు, సంబంధిత వ్యక్తులు సహకరించాలని ఆయన కోరారు.

## ఎల్‌ఓసి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే ఏలేటి



**నిర్మల్ ప్రతినిధి, జనవరి 26.(నినాదం):** లక్ష్మణ్ చందా మండలం వద్యాల్ గ్రామానికి చెందిన గుడిసె. విజయ లక్ష్మీ కి అనారోగ్యం కారణంగా హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స నిమిత్తం రూ.70,000/- ల నాజ చెక్కును లబ్దిదారు కుటుంబ సభ్యులకు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అందజేశారు.

## నిర్మల పాలిక్లినిక్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**మునుగోడు , (నినాదం):** మునుగోడు మండల కేంద్రంలోని77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్మల పాలి క్లినిక్ లో ఘనంగా జరుపుకున్నారు. పాలి క్లినిక్ అధినేత డాక్టర్ తోట నరసింహాచారి పతాకావిష్కరణ చేసారు. అనంతరం వారు మాట్లాడుతూ, భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన శు భదినం అని భారతదేశం సర్వసత్తాక, సామ్రాజ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా ఏర్పాటైన శుభ దిన మని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో, క్లినిక్ స్టాఫ్ నాగరాజు, నవీన్, భవాని, మమత, నవ్య , మధు లు పాల్గొన్నారు..

## పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ







**నిర్మల్ ప్రతినిధి, జనవరి 26.(నినాదం):** నిర్మల పట్టణంలోని ఎన్?టీఆర్ స్టేడియంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ ముఖ్య అతిథులుగా హాజరై పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.

ఈ సందర్భంగా పరేడ్ కమాండర్?గా వ్యవహరించిన ఆర్?ఐ రమేష్ ఆధ్వర్యంలోని పోలీసు బృందం జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీకి గౌరవ వందనం సమర్పించింది. అనంతరం జిల్లా కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.ఆ తర్వాత పోలీసు అధికారులకు, సిబ్బందికి తమ తమ విధుల్లో ప్రతిభ కనబర్చినందుకు కలెక్టర్,ఎస్పీ, వారికి ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు.

ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్, జిల్లా ఉన్నతాధికారులు, పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కైపాల్ బన్నీ స్మారక క్రికెట్ టోర్నమెంట్

### బహుమతులు ప్రదానం చేసిన ఎమ్మెల్యే







**నిర్మల్ ప్రతినిధి (కుబీర్) జనవరి 26.(నినాదం):** ఇటీవలే విద్యుత్ ఘాతంతో మృతి చెందిన కీర్తిశేషులు కైపాల్ బన్నీగారి స్మారకా ర్థంగా కుబీర్ మండలంలోని పాల్సి గ్రామం లో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ బహు మతి ప్రదానోత్సవ కార్యక్రమానికి ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను విజేత జట్లకు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ, క్రీడల ద్వారా మానసిక, శారీరక అభివృద్ధి జరుగుతుందని, గెలుపుఓటములు సహజమని, క్రీడలు మనలో ఐక్యత, స్నేహభావం, క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తా యని తెలిపారు. కార్య క్రమంలో మండలం లోని ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతి నిధులు, మండల నాయకులు, యువకులు, క్రీడాకారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవానికే తూట్లు...
# కోదాడలో జోరుగా చికెన్ అమ్మకాలు!

**మాకు ఆగస్టు 15, జనవరి 26, గాంధీ జయంతి లేవు..!**

**మా ఇష్టం వచ్చినట్లే వ్యాపారం'**

**ఖళిజ నిర్వాహకుల వివాదాస్పద వ్యాఖ్యలతో దుమారం**



**కోదాడ,జనవరి 26 (నినాదం):** దేశ మంతా త్రివర్ణ పతాకం ఎగరేస్తూ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్న వేళ, కోదాడ పట్టణంలో జాతీయ భావాలకు సూటిగా సవాల్ విసిరే ఘటన చోటుచేసు కుంది. జనవరి 26న స్వచ్ఛందంగా మాంసాహార విక్రయాలు నిలిపివేయాల్సిన రోజునే, కోదాడలోని KFC ఔట్‌లెట్‌లో జోరుగా చికెన్ అమ్మకాలు జరగడం సంచలనం సృష్టించింది.ఈ విషయాన్ని ప్రశ్నించిన స్థానికులపై నిర్వాహకులు చేసిన వ్యాఖ్యలు మరింత దుమారం రేపుతున్నాయి.మాకు ఆగస్టు 15 లేదు... జనవరి 26 లేదు... గాంధీ జయంతి లేదు... మా ఇష్టం వచ్చినట్లే అమ్ముకుంటాం" అంటూ జాతీయ పండుగలనే తృణప్రాయంగా మాట్లాడినట్లు సమాచారం.

**దేశభక్తికి అవమానమా?**

దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చిన గణతంత్ర దినోత్సవం రోజునే ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దేశ గౌరవానికి అవమానం అంటూ ప్రజలు మండిపడుతున్నారు.వ్యాపార లాభాలే లక్ష్యంగా జాతీయ విలువలను పక్కన పెట్టారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**ప్రజా సంఘాల భగ్గుమన్న ఆగ్రహం**

ఈ ఘటనపై కోదాడలో సామాజిక, జాతీయ సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి.ఇది కేవలం చికెన్ అమ్మకాల విషయం కాదు"దేశాన్ని తక్కువచేసే వ్యాఖ్యలు సహించం"తక్షణమే చర్యలు తీసుకోవాలి" అంటూ ఖళిజపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌స్తున్నాయి.అధికారుల మౌనం.. ప్రశ్నల వర్షంఇప్పటివరకు సంబంధిత అధికారులు స్పందించకపోవడంపై కూడా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జాతీయ పండుగల పట్ల గౌరవం లేని సంస్థలపై చర్యలు ఎప్పుడు చట్టాలు ఉన్నాయా లేక కాగితాలకే పరిమితమాఅన్న ప్రశ్నలు ఇప్పుడు కోదాడలో గట్టిగా వినిపిస్తున్నాయి.

## పద్మశాలి సంఘం భవనం వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలు







**వైభవంగా సంఘం కార్యవర్గ ప్రమాణ స్వీకారమహోత్సవం**

**బాధ్యతలు స్వీకరించిన కమిటీ సభ్యులు**

**జవహర్ నగర్, జనవరి 26 (నినాదం):** శ్రీభక్త మార్కండేయ పద్మశాలి సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ దమ్మాయిగుడ పద్మశాలి సం క్షేమ సంఘం అధ్యక్షులు రావిరాల సుదర్శన్, ప్రధాన కార్యదర్శి సీత మార్కండేయల ఆధ్వర్యంలో సోమవారం గణతంత్ర దినోత్సవం వేడుకలను సంఘం కార్యలయం వద్ద ఘనంగా నిర్వహించారు.

జాతీయ జెం డాను అధ్యక్షులు రావిరాల సుదర్శన్ ఆవిష్కరించారు. అనంతరం పద్మశాలి సంఘం కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారమహోత్సవం వైభవంగా జరిగింది. ఉపాధ్యక్షులుగా మంత్రి గోవర్ధన్, గుజ్జ శ్రీనివాస్, ఏలె పాండురంగ, పున్నం పద్మనాభం, జాయింట్ సెక్రటరిగా మంతూరి శ్రీనివాస్, భూర ఆనందం, కార్యనిర్వ హణ కార్యదర్శులుగా డాక్టర్ పిట్టల వెంకటేశ్, దోర్నాల వివేకనంద, సీత శశిధర్, రావిరాల లక్ష్మినారయణ, వ్యవస్థాపక అధ్యక్షులు బల్ల భూమయ్య, సలహాదారులుగా మేక సుధాకర్, శ్రీరాంజనార్థన్, సామల సురేష్, రుద్ర శ్రీహరి, తడుక కృష్ణ, బండ లింగమ్మ, కార్యవర్గ సభ్యులుగా సకినాల పాండు, ఆర్యనపల్లి శ్రీనివాస్, గంజి పాండు, కారంపుడి చంద్రశేఖర్, సిద్దుల వెంకటేష్, జోగు సంధ్య, మావిడాల శైలజలు ఎన్నికె నారు. వారిచే ప్రమాణ స్వీకారం చేయించి శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## నిరుపేదలకు బాటసగా తాహసిల్దార్ జక్కర్తి శ్రీనివాస్



**మునుగోడు ,జనవరి 26 (నినాదం):** మునుగోడు నియోజకవర్గం. మర్రిగూడ మండలం తహసిల్దార్ జక్కర్తి శ్రీనివాసులు తన స్నేహితులతో కలిసి పలువురి నిరుపేద కుటుంబాలకు బాసరగా నిలిచారు. మండల వ్యాప్తంగా 20 కుటుంబాలకు అత్యవసర పరిస్థితి తెలుసుకొని 2 లక్షల 80 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. తల్లిదండ్రులు లేని చిన్నారుల, చదువుల కోసం ఆసరా లేని నిస్సాయ స్థితిలో ఉన్న వృద్ధులకు, ఆరోగ్య బాధితులకు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వైద్య ఖర్చులు భరించ లేని నిరుపేదలకు 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ నగదును అందించారు. ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు తహసిల్దార్ జక్కర్తి శ్రీనివాస్ కు పలువురు నాయకులు అభినందనలు తెలియజేస్తూ, సన్మానించారు. ఆర్థిక సాయం అందుకున్న నిరుపేద కుటుంబాలు తాసిల్దార్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో రెవెన్యూసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు






**మునుగోడు, జనవరి 26 (నినాదం):** మునుగోడు మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యములో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పెరుమాళ్ళ ప్రమోద్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు..దేశం కోసం ప్రతి ఒక్కరు తమ సమయాన్ని కేటాయించాలని,యువత దేశాభివృద్ధికోరకు తోడ్పడాలన్నారు.భారత రాజ్యాంగాన్ని గౌరవించలన్నారు..ప్రాథమిక పాఠశాల విద్యార్థుల వేషాధరణ ఆకట్టుకుంది..అధ్యక్షులు పెరుమాళ్ళ ప్రమోద్ కుమార్, గౌరవ అధ్యక్షులు గాదరి శరణార్థి,పాఠశాల ప్రిన్సిపాల్ సుంకరి బిక్షం గౌడ్,గోలి రామదాసు, బొల్లు సైదులు, ముచ్చపోతుల శ్రీకాంత్, సిరిగమల్ల రమేష్, పెరుమాళ్ళ ప్రణయ్ కుమార్, పెరుమాళ్ళ రాజీవ్, పెరుమాళ్ళ శ్రీరామ్ కుమార్, గంగుల కృష్ణయ్య,కట్ట నరసింహ, గాదరి దశరథ, ముచ్చపోతుల భరత్,గాలి జీవన్, ముచ్చపోతుల పవన్. పందుల పర్వతాలు,దుబ్బ భాస్కర్, ఐతరాజు సత్యం, జట్లగొని వెంకన్న, రెడ్డిమళ్ళ వెంకన్న, దుబ్బ అనీల్, పెరుమాళ్ల రాము, చింతపల్లి వినయ కుమార్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, గ్రామస్తులు పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

సిద్దిపేట దుబ్బాక (నినాదం):మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో 77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్) మార్కెట్ పాలకమండలితో కలిసి మార్కెట్ ఆవరణలో జెండా ఆవిష్కరణ చేశారు.తదనంతరం పాలక మండలి సమావేశం ఏర్పాటు చేశారు.తాను మాట్లాడుతూ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కారం చూపేలా తన దృష్టికి తీసుకొని రావాలని కోరారు. కార్యక్రమంలో. కార్యదర్శి స్వామి,సునీల్, వైస్ చైర్మన్ కొంగరి నర్సింలు,గౌరవ సభ్యులు సయ్యద్ అన్సర్, చందా సత్తయ్య, బక్కోల్ల నర్సింహారెడ్డి, బైతి స్వామి, పిట్ల శర్వాణి బిక్షపతి,మెరుపుల బుచ్చయ్య , బెజగామ శ్రీకాంత్, బెజ్జనబోయిన రాధ రాములు,జీడిపల్లి స్వామి,యెన్నం కొండల్ రెడ్డి, కొండూరి శ్రీనివాస్, జూలూరి రాహుల్, హమాలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఆవిష్కరించిన రమేష్ బాబు



**కల్వకుర్తి, జనవరి 26 (నినాదం) :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ కొంపల్లిలోని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ నూతన భవనంపై వాసవి క్లబ్ఇంటర్నేషనల్ సెక్రటరీ సర్వీసెస్ జూలూరి రమేష్ బాబు జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా అందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. 2026 సంవత్సరంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ద్వారా చేపట్టే అన్ని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ దేశభక్తి ప్రజాస్వామ్య విలువలు, సమానత్వం తదితర అంశాలను అందరూ అనుభవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ గార్లపాటి శ్రీనివాస్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కడ్తాల్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కల్వకుర్తి, జనవరి 26 (నినాదం) :** కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలంలో భారత గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం కడ్తాల్ మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో పాఠశాలల విద్యార్థులు జెండా ఆవిష్కరణలకు హాజరయ్యారు. తమ తమ కార్యాలయ వద్ద తహసీల్దార్ , ఎంపీడీవో, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై, ఎంపీడీఓ, గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ రాయికంటి బిక్షపతి,పలు ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఆయా శాఖల అధికారులు త్రివర్ణ పతాకాలను ఎగురవేశారు. అనంతరం స్థానిక ప్రజలకు మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు,వివిధ సంఘాల నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవం.



**కొల్చారం జనవరి 26 (నినాదం న్యూస్)**

కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో కొల్చారం మండల కేంద్రంలో గల బస్టాండ్ ఆవరణలో 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్ మాట్లాడుతూ మన రాజ్యాంగాన్ని అమలులోకి తెచ్చి దేశ ప్రజలకు అంకితం చేయడం జరిగింది. ఆనాడు రాసిన రాజ్యాంగ ప్రకారం నేడు మన భారతదేశంలో అన్ని వర్గాల వారికి అన్ని కులాల వారికి సముచిత స్థానం అందిస్తుంది అంటే అది రాజ్యాంగం గొప్పతనమే ఈ సందర్భంగా మండల ప్రజలకు గణతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలుపుతూ ఈ కార్యక్రమంలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుగారి శ్రీనివాస్ రెడ్డి రాంపూర్ మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి మండల మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు సయ్యద్ అక్రం కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సింలు సత్యం స్వామి మల్లేశం కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మంగళవారం, తెలంగాణ
27 జనవరి 2026
# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## ఎస్ఎస్సి విద్యార్థులకు ప్యాడ్లు అందజేత మేకల రాణి రాజయ్య



**సుల్తానాబాద్, జనవరి 26(నినాదం):** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తర గతి విద్యార్థిని విద్యార్థులకు మేకల రాణి రాజ య్య తరపున పెన్నులు ప్యాడ్లు అందజేశారు. సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని పూసాల ప్రభుత్వ పాఠశాలలో ఎస్ఎస్సి చదువుతున్న విద్యార్థులకు మేకల కిరణ్ యాదవ్, మేకల సం తోష్ టి సాయికుమార్ ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేసి విద్యార్థులకు 77వ గణతంత్ర శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, విద్యార్థులు కష్టపడి చదివి మంచి భవిష్యత్తు సాధించాలని, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పే రు తీసుకురావాలని సూచించారు.

## రేగడి మద్దికుంటలో గణతంత్ర వేడుకలు

### సర్పంచ్ బోయిని లావణ్య శ్రీనివాస్



**సుల్తానాబాద్, జనవరి 26 (నినాదం):** 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు సుల్తానా బాద్ మండలం రేగడి మద్దికుంట గ్రామంలోని గ్రా మపంచాయతీ కార్యాలయంలో ఘనంగా నిర్వ హించుకున్నామని సర్పంచ్ బోయిని లావణ్య శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ బో యిని లావణ్య శ్రీనివాస్ మహనీయుల చిత్రప టానికి పూల మాలవేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తో పాటు పాలక మండలి సభ్యులు, కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## బోర్లగూడెం పాఠశాలలో డిజిటల్ విద్యకు శ్రీకారం...

### ఉచిత జియో ఫైబర్ అందించిన కొర్ర ఆనంద్ నాయక్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భం గా జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మహాము త్తారం మండలంలోని బోర్లగూడెం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో డిజిటల్ విద్యకు నాంది పలుకుతూ ఉచిత జియో ఫైబర్ వైఫైను కొర్ర ఆనంద్ నాయక్ అందిం చారు. సెంటర్ ఫర్ ప్రోగ్రెసివ్ పాలిటిక్స్ అండ్ సోషల్ జస్టిస్ వ్యవస్థాపకులు, న్యాయ వాది కొర్ర ఆనంద్ నాయక్ తమ స్వంత వ్యయంతో ఉచిత జియో ఫైబర్ వైఫై కనెక్షన్‌ను స్పాన్సర్ చేసి బోర్లగూడెం జెడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశా లలో ఏర్పాటు చేశారు. స్థానిక విద్యార్థులకు డిజిటల్ లెర్నింగ్ ప్లాట్‌ఫార్మ్ అందుబాటు లోకి తీసుకురా వడం, నాణ్యమైన విద్యను ప్రోత్సహించడం అనే ఉద్దేశంతో ఈ ఉచిత వైఫై సదుపాయా న్ని కల్పించినట్లు ఆయన తెలిపారు. ఈ వైఫై సదుపాయం ద్వారా పాఠ శాలలోని అన్ని తరగతి గదులు మొత్తం పాఠశాల ప్రాంగణం పూర్తిగా కవర్ అవుతుం దని. దీని వలన విద్యార్థులు ఆన్ లైన్ తరగతులు, డిజిటల్ విద్యా కంటెంట్, విజ్ఞానాధా రిత అభ్యాసాన్ని సులభంగా పొందగలుగుతారన్నారు. డిజిటల్ యుగంలో ప్రతి విద్యార్థి ఉత్తమమైన నాణ్యమైన విద్య ను పొందే హక్కు కలిగి ఉన్నాడని. గ్రామీణ ప్రాంతాల పిల్లలకు కూడా డిజిటల్ లెర్నింగ్ బలపడితేనే వారి భవిష్యత్తు మరింత ప్రకాశవంతంగా మారుతుందని పేర్కొన్నారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈ ఉచిత వైఫై సదుపాయాన్ని పూర్తిగా విద్యా ప్రయోజనాల కోసమే వినియోగించుకోవాలని ఉపాధ్యాయులను, విద్యార్థులను ఆయన ప్రోత్సహించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యా యులు, విద్యార్థులు అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా బోర్లగూడెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు డిజిటల్ విద్య వైపు ఒక కొత్త దారి తెరచుకుందని గ్రామ ప్రజలుయ హర్షం వ్యక్తం చేశారు.

## పెద్దగూడెం తాండ పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే





**వనపర్తి ప్రతినిధి, జనవరి 26 (నినాదం):** వనపర్తి మండలం పెద్దగూడెం తండాలో రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని సోమవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివసేనరెడ్డి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా ఎన్నుకోబడ్డ వాళ్య నాయక్ ను సర్పంచ్ ఛాంబర్ లో శాలువాలు, పూలమాలలతో సత్కరించిసన్మానించారు. గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు అహర్నిశలుపనిచేయాలని, పార్టీలకు అతీతంగా వ్యవహరించాలని వారు సూచించారు. గ్రామాభివృద్ధికి కావలసిన పనుల మంజూరిలో ఎల్లవేళలా సహకరిస్తామని, ఎలాంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మండల మాజీ ఎంపీపీలు కిచ్చారెడ్డి, శంకర్ నాయక్, మండలాధ్యక్షుడు రవి కిరణ్, సింగిల్ విండో మాజీ అధ్యక్షులుమధుసూదన్ రెడ్డి, మార్కెట్ మాజీ అధ్యక్షులు ఎత్తం రవి, కాంగ్రెస్ పార్టీకార్యకర్తలు, నాయకులు, గ్రామస్తులు అధికారులు పాల్గొన్నారు

## మహనీయుల త్యాగాల ఫలితమే నేటి స్వతంత్ర ఫలాలు

### మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, (నినాదం)** మహనీయుల త్యాగాల ఫలితమే నేటిస్వతంత్ర ఫలాలని, కేసీఆర్ త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం, సుపరిపాలన అనిరాష్ట్ర మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్పార్టీ కార్యాలయంలో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈవేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరైజాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూమహనీయుల త్యాగ ఫలితంగానే స్వాతంత్రం సిద్ధించిందని, ప్రజాబద్ధంగా, చట్టబద్ధంగా, నాగరికపాలన, ప్రజాస్వామ్యపాలన సాగించడానికి మహానుభావుడుడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి అమలులోకి తెచ్చారన్నారు. ఈసందర్భంగా జనవరి 26న గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. ఆమహనీయుల ఆశయాలను కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. కెసిఆర్ త్యాగ ఫలితంగానే తెలంగాణకు స్వాతంత్రం వచ్చిందని, కెసిఆర్అద్భుతమైన వ్యూహం, ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమతీరు, ఎన్నో త్యాగాల ఫలితంగాదశాబ్దాల కల తెలంగాణ రాష్ట్ర సాధన జరిగిందని అన్నారు. కాంగ్రెస్ హయాంలో అరాచకం రాజ్యమేలుతుందని, రాహుల్ గాంధీ రాజ్యాంగం చేతపట్టుకొని విలువల గురించి మాట్లాడుతుంటేరాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఏదేచ్ఛగా రాజ్యాంగ ఉల్లంఘన జరుగుతుందని, అవినీతి, అరాచక పాలన కొనసాగిస్తూ రాష్ట్రాన్ని తిరోగమన దిశలో నడుపుతుందనిఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో అవినీతి సంక్షేమ నిరోధకకాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీరుకుల్ల సర్పంచ్ ఉదారత...

### 40 మంది విద్యార్థులకు ట్రాక్ సూట్ అందజేత...

### తన నెలవారి జీతం ప్రభుత్వ పాఠశాల,అంగన్వాడి సెంటర్లకు..





**సుల్తానాబాద్, జనవరి 26(నినాదం):** నీరుకుల్ల సర్పంచ్ కాంపల్లి సతీష్ విద్యార్థులకు ట్రాక్ సూట్ అందజేసి ఉదారత చాటుకున్నాడు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్క రించుకొని జెండా ఆవిష్కరించారు. సోమవారం సుల్తానాబాద్ మండలం నీరుకుల్ల గ్రామంలోని ప్ర భుత్వ పాఠశాలలో 40 మంది విద్యార్థులకు 25 వేల విలువగల ట్రాక్ సూట్లు గ్రామ సర్పంచ్ కాం పల్లి సతీష్ అందజేసి మానవత్వాన్ని నిరూపిం చుకున్నాడు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గ్రామపంచాయతీ సర్పంచ్ గా తనకు వచ్చిన జీ తం ప్రభుత్వ పాఠశాలకు, అంగన్వాడి స్కూల్లకు అందజేస్తానని అన్నారు. అలాగే పాఠశాలలో వి ద్యార్థులకు నైపుణ్యతను పెంచేందుకు గ్రంథాల యాలు ఏర్పాటు చేస్తానని అన్నారు. పేద విద్యా ర్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో అవసరమైన సహాయ సహకారాలు అందజేస్తానని, అందులో భాగంగానే కంప్యూటర్లు ఏర్పాటు చేసి ఉన్నత చదువులకు అప్పన్న హస్తం అందించి విద్యాభి వృద్ధికి సహకరిస్తానని అన్నారు. పేద విద్యార్థు లను ప్రతిభావంతులుగా తయారు చేయడమే తన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సతీష్ తోపాటు కార్యదర్శి,పాలక మం డలి సభ్యులు పాఠశాల హెచ్ఎం మంజుల, సు నీతతో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులు తది తరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ విలువలతో సమగ్ర అభివృద్ధే లక్ష్యం

### – గణ తంత్ర వేడుకల్లో కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** రాజ్యాంగ విలువలతో సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు జిల్లా కలెక్టర్? రాహుల్? శర్మ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని డా బీఆర్ అంబేద్కర్ క్రీడా మైదానంలో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరు కాగా పోలీసులు, సాయుధ దళాలు, ఎన్ సీసీ గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరిం చారు. ఆయన మాట్లాడుతూ 1950 జనవరి 26న భారతదేశం స్వతంత్ర, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా అవతరించిన సందర్భం గా ఈరోజును పండుగ వాతావరణంలో జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. రాజ్యాం గాన్ని రచించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబే ద్కర్, రాజ్యాంగ సభ సభ్యుల కృషి అభినం దనీయమని, ప్రతి భారతీయుడికి సమాన హక్కులు, స్వేచ్ఛ, సమానత్వం కల్పించే గొప్ప రాజ్యాంగం మనదని కలెక్టర్ అన్నారు. స్వాతంత్ర్య సాధనలో ప్రాణత్యాగాలు చేసిన మహనీయులను స్మరించుకుంటూ, జిల్లా అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం మహిళల జీవితాల్లో కీలక మార్పుకు దారితీసిందని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు కోటి 85 లక్షల 97 వేల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేయగా, రూ.97 కోట్ల 43 లక్షలు మహిళలకు ఆదా అయిందన్నారు.

**వైద్య ఆరోగ్య సేవలు**

పేదలకు భరోసా రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా వైద్య బీమా పరిమితిని ప్రభుత్వం 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచినట్లు తెలిపారు. జిల్లాలో 39,605 మంది ఈ పథకం ద్వారా వైద్య సేవలు పొందగా, రూ.88 కోట్ల 13 లక్షలు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. ఔషధి ద్వారా 1,03,402 మందికి వైద్య సేవలు, 5,690 మంది మహిళలకు ఆరోగ్య మహిళా క్యాం పులు, 65 పల్లె దవాఖానాలు ఏర్పాటు చేశామని తెలిపారు. మహాదేవపూర్ కమ్యూ నిటీ హెల్త్ సెంటర్?లో డయాలసిస్ సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. రైతు బరోసా పథకం ద్వారా ప్రతి సీజన్‌కు ఎకరాకు రూ.6 వేలు పెట్టుబడి సాయం అందిస్తున్నామని తెలిపారు. జిల్లాలోని 1,24,496 మంది రైతులకు రూ.96 కోట్లు చెల్లించామని చెప్పారు. రైతుల ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు రూ.2 లక్షల రుణమాఫీ, రైతు బీమా పథకంలో 72,058 మంది నమోదు చేసినట్లు తెలిపారు. జిల్లాలో వ్యవసాయంతో పాటు అన్ని రంగాలకు 24 గంటల విద్యుత్తుసరఫరా చేస్తున్నామని తెలి పారు. 46,840 ఉచిత వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లు, గృహజ్యోతి పథకం ద్వారా 56,525 కుటుంబాలకు రూ.37 కోట్ల 42 లక్షలు ప్రభుత్వమే సబ్సిడీ చెల్లించినట్లు పేర్కొన్నారు. నిరుపేదలకు గౌరవ నివాసం ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద జిల్లాలో 3,943 ఇండ్లు మంజూరు, 3,180 ఇండ్లకు మార్క్ అవుట్ ఇచ్చామని, ఇప్పటి వరకు రూ.51 కోట్ల 40 లక్షలు విడుదల చేశామని తెలిపారు.

**పేదలకు వరం**

మహాలక్ష్మి గ్యాస్ పథకం, ఈ పథకం ద్వారా 68,311 మందికి రూ.500కే గ్యాస్ ఇస్తున్నామని ఇప్పటి వరకు 2,36,243 సిలిండర్లు సరఫరా చేసి రూ.6 కోట్ల 55 లక్షల సబ్సిడీ చెల్లించినట్లు తెలిపారు. 277 రేషన్ దుకాణాల ద్వారా 1,37,950 కార్డుదారులకు బియ్యం సరఫరా చేస్తున్నామని తెలిపారు. వానాకాలం పంట ద్వారా 1,15,853 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రూ.274 కోట్లు చెల్లించామని, సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తున్నట్లు తెలిపారు. మహిళా శక్తి ద్వారా మహిళల ఆర్థిక స్వావ లంబన దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలి పారు. సమ్మక్క-సారక్క మహిళా జిల్లా సమాఖ్యలో 87,134 మంది మహిళలు సభ్యులుగా ఉన్నారని తెలిపారు. బ్యాంకు లింకేజి ద్వారా ఇప్పటి వరకు రూ.240 కోట్లకు పైగా రుణాలు, 1,17,220 ఇంది రమ్మ చీరలు పంపిణీ చేసినట్లు చెప్పారు. భూపాలపల్లి మున్సిపాలిటీలో రూ.113 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని, పట్టణ మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజి, వ్యక్తిగత రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందచేశారు. అనంతరం వివిధ శాఖల అధికారులు ఏర్పాటు చేసిన స్టాళ్లు పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్పి సిరిశెట్టి సంకీర్త్, శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు,అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, ఆర్డీఓ బాలకృష్ణ, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఎమ్మెల్యే ఉపకరణాల పంపిణీ



**వనపర్తి ప్రతినిధి, జనవరి 26 (నినాదం):** పెబ్బేరు మున్సిపాలిటీకి చెందిన పలువురు దివ్యాంగులకు సోమవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పలు ఉపకారణాలను అందజేశారు. ప్రభుత్వ సంక్షేమ శాఖ నుంచి మంజూరైన స్కూటీ బ్యాటరీ సైకిల్, ట్రై సైకిల్, లాప్టాప్ లాను అందజేశారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదుని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,నాయకులు రంజిత్, దయాకర్ రెడ్డి, యుగేందర్ రెడ్డి. సురేందర్ గౌడ్, పట్టణమాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రం వద్ద ఘోర నిర్లక్ష్యం

### గణతంత్ర దినోత్సవం నాడు ఎగరని జాతీయ పతాకం.

### బాధ్యులపై చర్యలు తీసుకోవాలంటూ గ్రామస్థుల ఆగ్రహం.



**చేవెళ్ళ జనవరి 26( నినాదం):** చేవెళ్ళ నియోజవర్గం షాబాద్ మండలం బోడం పహాడ్ గ్రామంలో గణతంత్ర దినోత్సవం రోజున తీవ్ర నిర్లక్ష్యం వెలుగు చూసింది. దేశవ్యాప్తంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్న వేళ, గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం వద్ద జాతీయ జెండా ఎగురవేయకపోవడం స్థానికుల్లో తీవ్ర ఆగ్రహానికి కారణమైంది. సోమవారం ఉదయం జాతీయ పతాక ఆవిష్కరణ జరగాల్సిన సమయంలో అంగన్‌వాడీ కేంద్రం వద్ద జెండా స్తంభం ఖాళీగా దర్శనమిచ్చింది. జెండా స్తంభానికి రంగులు వేసి సిద్ధం చేసినప్పటికీ, మువ్వన్నెల జెండాను ఆవిష్కరించకపోవడం సిబ్బంది నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపిస్తోందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. జాతీయ పండుగ రోజున ప్రతి ప్రభుత్వ కార్యాల యంలో జెండా ఎగురవేయడం తప్పనిసరి అయినప్పటికీ, అంగన్‌వాడీ టీచర్, సూ పర్వైజర్ బాధ్యతారాహిత్యంగా వ్యవహ రించారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇది ఫ్లాగ్ కోడ్ ఆఫ్ ఇండియా నిబంధనలకు విరుద్ధమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై మండలస్థాయి ఉన్నతాధికా రులు తక్షణమే స్పందించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బోడంపహాడ్ గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

## మనం చేసిన పట్టణ అభివృద్ధి మనకు శ్రీరామ రక్ష

- –తట్టమట్టి తీయనోళ్లకు ఓటు అడిగే నైతిక హక్కు ఎక్కడిది
- –ప్రచార ఆర్భాటం ప్రగల్భాలు తప్పా పనికి వచ్చే అభివృద్ధి ఎక్కడ
- –మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు ప్రజలు అండగా నిలవటం ఖాయం

### మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి






**వనపర్తి ప్రతినిధి, జనవరి 26 (నినాదం):** మనం చేసిన పట్టణ అభివృద్ధి మనకుశ్రీ రామరక్ష అని తట్ట మట్టి తీయనులకు ఓటు అడిగి నైతిక హక్కు ఎక్కడిదనిమాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికలసందర్భంగా పట్టణ నాయకులకు, కార్యకర్తలకు సోమవారం ఆయన దిశా నిర్దేశంచేశారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ మన హయాంలో కనివిని ఎరుగనిరీతిలో పట్టణ అభివృద్ధి జరిగిందని, 25నెలల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి ఊసులేదని, అభివృద్ధి లేక ఆర్థిక లావాదేవీలు లేక ప్రజలు అల్లాడుతున్నారనిఅన్నారు. అభివృద్ధి అనేది బిఆర్ఎస్ కంటే ముందు బిఆర్ఎస్ తర్వాత అనేవిధంగా ప్రజల ఆలోచన ఉందని, ప్రజలు బిఆర్ఎస్ పార్టీని ఆదరించడానికిసిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. దశాబ్దాల ప్రజల కల రోడ్ల విస్తర ణ, జిల్లాకేంద్రం, పార్కుల సుందరీకరణ, చెరువుల దురస్తూతో పట్టణం చూడ ముచ్చటగాతయారు అయ్యిందని అన్నారు. హైదరాబాద్ తరహాలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్, టౌన్‌హాల్, అంతర్గత రోడ్లు, మిషన్ భగీర థతో 24గంటల మంచినీరు, కంటి రెప్పపాటుకూడా లేని కరెంట్, అన్ని మౌలిక వసతులు కల్పించుకొని పట్టణాన్నిసర్వాంగ సుందరంగా తీర్చిదిద్దినామని, మనం చేసిన అభివృద్ధి మనకు శ్రీరామరక్షగా కాపాడుతుం దని ధీమా వ్యక్తం చేశారు. మాయ మాటలు చెప్పి అధికారంలోకివచ్చి ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వతీరుని ప్రజలలోకి తీసుకెళ్లాలని పిలు పునిచ్చారు. మున్సిపల్ ఎన్నికలసంద ర్భంగా మంగళవారం మాజీ ఎమ్మెల్సీ, ఇం చార్జి స్వామి గౌడ్ ముఖ్య అతిథిగావస్తున్నా రని, ఉదయం 10.00 గంటలకు భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నామనినిరంజన్ రెడ్డి అన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కు పూలమాలలు వేసి స్వామి గౌడ్ జెండా ఊపి ర్యాలీప్రారం భిస్తారని తెలిపారు. ఈ ర్యాలీ రాజీవ్ చౌరస్తా,ఇందిరా పార్కు,కమాన్, గాంధీనగర్, యుకో బ్యాంక్, సంతబజారు, చందాపూర్ క్రాస్ రోడ్,రామాలయం, న్యూ బస్ స్టాండ్, పాలిటెక్నిక్, వివేకానంద చౌరస్తా, బసవన్న గడ్డ మీదుగా జిల్లా పార్టీ కార్యాలయంకు చేరుకుంటుందని తెలిపారు. పార్టీనాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున హాజరై సహకరించాలని నిరంజన్ రెడ్డి కోరారు.

## అంగన్వాడి భవనానికి ఎమ్మెల్యే శంకుస్థాపన



**వనపర్తి ప్రతినిధి, జనవరి 26 (నినాదం)** వనపర్తి మండలం మెంటే పల్లిగ్రామంలో నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి వనపర్తి శాసనసభ్యులు తూడిమేఘారెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, వనపర్తి డీసీసీఅధ్యక్షులు శివసేన రెడ్డి లు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామానికివచ్చిన వారికి గ్రామ స్తులు డప్పు వాయిద్యాలతో బాణాసంచా కాల్చి ఘనంగాస్వాగతం పలికారు. అన్ని విధాల గ్రామం అభివృద్ధి సాధించేలా ఇటీవల ఎన్నికైనసర్పంచ్ లు పనిచే యాలని వారన్నారు. గ్రామాభివృద్ధికి ఎలాంటి సహాయ సహకారాలు లభించా లన్న ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, ప్రతి సమస్య మాదృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని వారు సర్పంచ్ రాములు కు సూచించారు. ఈకార్యక్రమంలో వనపర్తి మండల మాజీ ఎంపీపీలు కిచ్చారెడ్డి, శంకర్ నాయక్,మండలాధ్యక్షుడు రవి కిరణ్, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, మార్కెట్ మాజీ అధ్యక్షులు ఎత్తం రవి, ఖిల్లా ఘణపురం మండలనాయకులు సాయి చరణ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు,గ్రామస్తులు, అధికారులు పాల్గొన్నారు.

### జిల్లా కోర్టు ఆవరణలో

## గణతంత్ర వేడుకలు...

### - శుభాకాంక్షలు తెలిపిన ప్రధాన న్యాయమూర్తి

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు భూపాలపల్లి జిల్లా కోర్టులో ఘనంగానిర్వహించారు. పోలీసు సిబ్బంది ఏర్పాటు చేసిన గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ప్రధాన న్యాయమూర్తి సి.హెచ్ రమేష్ బాబు జాతీయ జండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలుతెలిపారు. క్రీడాపోటీల్లో విజేతలైన కోర్టు సిబ్బంది న్యాయవాదులకు న్యాయమూర్తుల చేతుల మీదుగా బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ఏ. నాగరాజ్ , ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జిఎస్.ఆర్. దిలీప్ కుమార్ నాయక్ , అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి అఖిల, గవర్నమెంట్ ప్లీడర్ బోట్ల సుధాకర్ , అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్అధ్యక్షులు వి. శ్రీనివాస చారి, ప్రధాన కార్యదర్శి వి. శ్రావణ్ రావు,పబ్లిక్ ప్రాసిక్యూ టర్ ఏ. శ్రీనివాస్, పోక్సో కోర్టు స్పెషల్ పి.పి.నిమ్మల విష్ణువర్ధన్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ పి.శ్రీనివాస్,అదనపు గవర్నమెంట్ ప్లీడర్లు బల్ల మహేందర్,ఇందారపు శివకుమార్ పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం ఎంతో అమూల్యమైంది..

### - జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** మాతృభూమి కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను త్యాగం చేసిన ఫలితంగా మనకు లభించిన భారత రాజ్యాంగం అమూల్యమైందని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహనీయుల త్యాగాలను స్మరించుకోవాల్సిన అవసరం ప్రతి పౌరుడిపై ఉందన్నారు. రాజ్యాంగ విలువలు, ఆశయాలకు లోబడి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుత పౌరులుగా జీవించాలని, ఎలాంటి భేదాభిప్రాయాలు లేని భారత నవసమాజ నిర్మాణమే రాజ్యాంగ లక్ష్యమని అన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది పూర్తి బాధ్యతతో విధులు నిర్వహించాలని, ప్రతి బాధితుడికి న్యాయం అందినప్పుడే భారత రాజ్యాంగానికి సార్థకత చేకూరుతుందని తెలిపారు. విధులను అంకితభా వంతో నిర్వహించి ప్రజల మనసులు గెలవాలని సూచించారు. అనంతరం పోలీస్ విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 46 మంది పోలీస్అధికారులు సిబ్బందికి ఆయన ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్ ,డీఎస్పీ సంపత్ రావు, ఆర్ఐలు, ఎస్?ఐలు, ఆర్?ఎస్?ఐలు, జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

### క్యాంపు కార్యాలయంపై జాతీయ పతాకం ఎగరేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, జనవరి 26 (నినాదం):** గణతంత్ర దినోత్సవం సందర్భంగా వనపర్తిలోని ఎమ్మెల్యేక్యాంపు



కార్యాలయంపై సోమవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి జాతీయ పతాకాన్నిఎగుర వేశారు. ఆయన వనపర్తి నియోజకవర్గ ప్రజలతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు గణతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు బి.శ్రీనివాస్ గౌడ్, వనపర్తి పట్టణ కాంగ్రెస్మాజీ అధ్యక్షుడు చీర్లవిజయ్‌చందర్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, పీసీసీ సభ్యులుశంకర్ ప్రసాద్,మాజీ కౌన్సిలర్‌లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### వస్త్ర దుకాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**వనపర్తి ప్రతినిధి, జనవరి 26 (నినాదం)** వనపర్తి పట్టణంలోని భగీరథ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన 'మన ట్రెండ్స్ మచ్చా' వస్త్ర దుకాణాన్ని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి,స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కొత్త కాపు శివసేనారెడ్డిలు కలిసి సోమవా రం ప్రారంభించారు. ఈ వస్త్ర దుకాణాన్ని ఏర్పాటు చేసుకున్న హైదరాబాద్ కు చెందిన యువకులు శాంతి వర్ధన్, రాహుల్లను ఎమ్మెల్యే అభినందించారు. దినదినాభివృద్ధిచెందుతున్న వనపర్తిలో ఇలాంటి వ్యాపార సముదాయాల ఏర్పాటు లాభదాయకంగా ఉంటుందని, యువకులు ఉద్యోగ కల్పనతోపాటు ఇలాంటి ఉపాధి, వ్యాపార అవకాశాలపైకూడా దృష్టి సారిస్తే భవిష్యత్తు బాగుంటుందని ఎమ్మెల్యే అభిప్రా యపడ్డారు. యువకులు చెడు మార్గాలలో కాకుండా భవిష్యత్తు బాగుండే మార్గాలను ఎంచుకొనిముందుకు నడవాలని ఆయన సూచిం చారు. కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.